www.vishalabharati.com
epaper:vishalabharati.com


ఆదివారం, హైదరాబాద్
10.03.2024
సంపుటి:2 సంచిక: 146

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# ప్రాజెక్టులను అడ్డుకుంటే
# నగర బహిష్కరణ తప్పదు

- నాకు ఎల్బీనగర్ ప్రజలతో ప్రత్యేక అనుబంధం..
- ఈ ప్రాంతంలో అంతా నాకు బంధువులే
- పాతబస్తీ మెట్రో ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారట
- అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ 2 ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

'కొడంగల్‌లో చేదు అనుభవం ఎదురైనా మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేశా. ఎల్బీనగర్ నియోజకవర్గం నాకు 30 వేల మెజార్టీ ఇచ్చి ప్రజా గొంతుకను చేసింది. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నా గుండె వేగం పెరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నా బంధువులు, ఆత్మీయులే ఉన్నారు. హైదరాబాద్‌లో జనాభా పెరుగుతోంది. వారి అవసరాలకు తగ్గట్టు కృష్ణా జలాలు పెంచాం. మెట్రో రైలును విస్తరిస్తూ ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ తీసుకెళ్తాం. ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో రాబోతోంది. పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు.

### మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం

మూసీ నది మురికి కూపంగా మారడంతో జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. హైదరాబాద్‌లో మూసీ కాలుష్యం నల్గొండ జిల్లాలోని 50 వేల ఎకరాలను కలుషితం చేస్తోంది. వైబ్రంట్ తెలంగాణ 2050కి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం, మాస్టర్ ప్లాన్ అందగానే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం. ఔటర్ రింగురోడ్డు, విమానాశ్రయం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. వాటితో ఎన్నో కంపెనీలు రావడంతో తెలంగాణకు మంచి గుర్తింపు వచ్చింది. రాబోయే వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్)తో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది' అని సీఎం తెలిపారు.

### సిగ్నల్ ఫ్రీగా కూడలి

వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జున సాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన ఇవాళ్టి నుంచి అందుబాటులోకి వచ్చింది.



## ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశాం

- హస్తం పార్టీకయితే 20 ఏండ్లు పట్టేది
- దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలు మెరుగు పరుచుకుంటున్నాం
- ప్రధాని నరేంద్ర మోడీ
- రూ.55,600 కోట్ల పనులకు శంకుస్థాపన

వివరాలు 2లో



## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్
- జూన్ 1 నుంచి అమలులోకి కొత్త పీఆర్సీ
- త్వరలో 3 వేల కొత్త ఉద్యోగాల భర్తీ
- 53,071 మంది ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు 2లో






# ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశాం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం గత ఐదేండ్లలో చేసిన అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీకి 20 ఏండ్లు పట్టేదని మోదీ ఎద్దేవా చేశారు. ఇవాళ అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం రాష్ట్ర రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య, పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలమైన లింకుగా మారబోతున్నదని ప్రధాని చెప్పారు. శనివారం ఇక్కడ రూ.55,600 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందని అన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోదీ గ్యారంటీ అంటే ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యానించారు. మోదీ గ్యారంటీ ఎలా పని చేస్తున్నదో యావత్ ఈశాన్య భారతదేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధి కోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులు చేస్తోందని ప్రధాని విమర్శించారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పీఆర్సీని ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్టీసీకి పునర్ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రకటించిన కొత్త ఫిట్ మెంట్ జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని మంత్రి తెలిపారు. తాజా ఫిట్ మెంట్ తో ఆర్టీసీపై నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. 53,071 మంది ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని ఆయన వివరించారు. అదే విధంగా త్వరలోనే ఆర్టీసీలో 3 వేల కొత్త ఉద్యోగాలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికవరకు ఆర్టీసీలో 25 కోట్ల జీరో టికెట్లు జారీ అయినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సూపర్ సక్సెస్ అయిందన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బలోపేతానికి మరిన్ని నిర్ణయాలు తీసుకోనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

# ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయండి



- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ
- గతంలో ఇచ్చిన మాటను తప్పారు
- ప్రజలను క్షమాపణ కోరాలి
- సాగునీరు లేక పంటలు ఎండుతున్నయ్
- కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లే సమస్య
- వెంటనే రిపేర్లు చేసుంటే రైతులకు నీరు అందేది
- రేవంత్ రెడ్డి భాష చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- రేవంత్ రెడ్డికి రైతుల మీద ప్రేమ లేదు

**విశాలభారతి,హైదరాబాద్:**

ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. గతంలో మీతో సహా, మీ సహచర మంత్రులు చెప్పిన మాటలు, హామీలను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన మాటను తప్పినందుకు, ప్రజలకు అబద్ధాలు చెప్పినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈరోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో వివరించాలనీ డిమాండ్ చేస్తున్నాం. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల డిమాండ్‌ను మా నిరసన కార్యక్రమం, వినతి పత్రాల రూపంలో మీ ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ప్రజల ఆకాంక్షల మేరకు డిమాండ్ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేయాలని లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇది కాలం తెచ్చిన కరువు కాదు-కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. శనివారం సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని విమర్శలు గుప్పించారు. దొంగ చేతికి తాళం ఇచ్చినట్లుగా తెలంగాణ పరిస్థితి తయారైందని ఎద్దేవా చేశారు. 16 వందల మీటర్ల కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లే సమస్య.. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం వాటిని రిపేర్ చేసి ఉంటే రైతులకు ఇప్పుడు నీళ్లు అందేవని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నామని రైతులు చెబుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి ఎన్నికల ముందు ప్రజలను రెచ్చగొట్టాడని తెలిపారు. అసలు ముఖ్యమంత్రిలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడా? అని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డికి రైతుల మీద ప్రేమ లేదని అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే.. ఇప్పటికే మేడిగడ్డ రిపేర్ అయ్యేదని అన్నారు. రాజకీయాలు పక్కన బెట్టి రేవంత్ రెడ్డి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

# జగిత్యాలలో ప్రోటోకాల్ రగడ..!

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ రసాభసా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రసంగంతో వివాదం
- ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే సంజయ్ ఫోటో లేదని వాగ్వాదం
- జీవన్ రెడ్డి సముదాయించడంతో పరిస్థితి అదుపులోకి



**జగిత్యాల ,విశాలభారతి :**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా సాగింది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ప్రోటోకాల్ వివాదంపై ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సముదాయించడంతో పరిస్థితి సద్దుమణిగింది. శనివారం ఉదయం జగిత్యాల స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడంతో.. కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య చిన్నపాటి వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఇరువర్గాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ శాంతింపజేశారు. అనంతరం రంగ ప్రవేశం చేసి పోలీసులు ఇరువర్గాలను దూరంగా తీసుకుపోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే సంజయ్ ఫోటో లేకపోవడం పట్ల బీఆర్ఎస్ లీడర్లు నిరసన తెలిపారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంచుతుండగా సడెన్‌గా కరెంటు పోయింది. దీంతో దాదాపు 40 నిమిషాల పాటు లబ్ధిదారులతో పాటు అధికారులు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. స్వయంగా జీవన్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడిన ఫలితం లేకుండా పోయింది. కొద్దిసేపు వేచి చూశాక కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించారు.



# పార్లమెంటు ఎన్నికల తర్వాత కరెంటు బంద్

- ఇప్పుడు అంతంతైనా వస్తోంది
- ఎంపీ ఎన్నికల తర్వాత మొత్తానికే ఉండదు
- రుణమాఫీ ఎప్పుడు ఇస్తారు?
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేసీఆర్ పాలనలో ఏ రోజు కూడా కరెంట్ పోలేదు.. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలయ్యాయని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. నిన్న ఒక ఊరికి వెళ్తే కరెంట్ కోతలు మొదలయ్యాయని రైతులు ఆవేదన చెందారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మున్నూరు కాపు సంఘం నేతలు తెలంగాణ భవన్‌లో హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మీ వినతిని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళతాం. మీ ఆలోచనలను వివరిస్తాము. కేసీఆర్ ఎక్కువ మందికి అవకాశం ఇచ్చే వ్యక్తి. మున్నూరు కాపు నేతలకు గతంలోనూ ఎంతో మందికి అవకాశం కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో 13 హామీలు అన్నారు. డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ అన్నారు. ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదని విమర్శించారు హరీశ్ రావు. బోనస్ విషయంలో దగా, రుణమాఫీ విషయంలో దగా, ఉచిత కరెంట్ విషయంలో దగా, రైతు బంధు విషయంలో దగా.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లు ఉంది. చెప్పుకుంటూ పోతే మొత్తం 420 దగాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ఈ మాత్రం కరెంట్ ఇస్తోంది. ఎన్నికలు అయిపోతే కరెంట్ కోతలు పూర్తి స్థాయిలో ఉంటాయని హరీశ్ రావు అన్నారు. మోదీని బడే భాయ్ అని, ఎల్లప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని రేవంత్ అన్నాడు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదు అని రేవంత్ చెప్పకనే చెప్పారు. దేశ వ్యాప్తంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతే పోయేదేమీ లేదు. కాబట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పోరాటంతోనే సాధ్యం అవుతుందన్నారు. రుణమాఫీ, రైతు బంధు, కరెంట్, బోనస్ ఇవ్వనందుకు రైతులు ఏకమై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చురక పెట్టాలన్నారు హరీశ్‌రావు. బాండ్ పేపర్ ఇచ్చి రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ ఓడిపోతేనే.. కాంగ్రెస్ హామీలు అమలు అవుతాయన్నారు. మార్చి నెలాఖరుకు ఎండలు ముదిరితే పంట సాగు ఎలా అని రైతులు ఆందోళన పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. రెండు సార్లు గేలిపిస్తే పార్టీకి మోసం చేశారు బీబీ పాటిల్. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతి పక్ష హోదా కూడా వచ్చే అవకాశం లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# మార్చి 11న కేబినెట్

- అదేరోజు ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం
- విధివిధానాలు ఖరారు చేసే చాన్స్
- కోడ్ వచ్చే లోపు భారీగా ప్రారంభోత్సవాలు
- మహాలక్ష్మిలో భాగంగా మహిళలకు 2,500 ఇచ్చేందుకు ఏర్పాట్లు
- ఆరు గ్యారెంటీల్లోని ఇతర పథకాలకు ఆమోదం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మార్చి 11న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులను సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్ లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

**ఎన్నికల కోడ్ వచ్చే ముందే ప్రారంభించాల్సిన పథకాలపై చర్చ**

ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ఈ నెల 11న ప్రారంభించనున్న నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి.

# టాటా గ్రూప్‌తో ఒప్పందం



సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనుంది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ . ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ .. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహిస్తుంది. ఈ 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తోంది ప్రభుత్వం.

# ఈటీజీ సర్వే.. వార్ వన్ సైడ్ అంట!

- టైమ్స్ నౌ - ఈటీజీ సర్వే
- వచ్చే ఎన్నికల్లో వైసీపీదే విజయం
- వైసీపీకి 147 నుంచి 154 స్థానాలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

ఏపీలో మరో నెల రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో అన్ని పార్టీలూ ప్రచారాలతో హోరెత్తించేస్తున్నాయి. ఇందులో భాగంగా... "సిద్ధం" అంటూ వైసీపీ భారీ ఎత్తున కార్యకర్తల సభలు నిర్వహిస్తుంటే... "జెండా" అంటూ టీడీపీ జనసేన పార్టీలు ఉమ్మడి బహిరంగ సభలు పెడుతున్నాయి. ఈ సమయంలో సర్వేల సందడి మొదలైంది. అవును... ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు సంస్థలు సర్వే ఫలితాలను వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పటివరకూ విడుదలైన వాటిలో మెజారిటీ సర్వేలు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీదే విజయం అని నొక్కి చెబుతున్నాయి. అయితే మెజారిటీ విషయంలో మాత్రమే నెంబర్స్ మారుస్తున్నాయి. ఈ నేపథ్యంలో... తాజాగా టైమ్స్ నౌ - ఈటీజీ సర్వే తెరపైకి వచ్చింది. తాజాగా ఈ సర్వే ఇచ్చిన ఫలితాలు.. వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉన్నాయి. ఇందులో భాగంగా... వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఏపీలో వైసీపీ మెజారిటీ సీట్లు కైవసం చేసుకుంటుందని టైమ్స్ నౌ - ఈటీజీ సర్వే వెల్లడించింది. టీడీపీ జనసేన కూటమి ప్రభావం అతి స్వల్పం అన్నట్లు తేల్చి చెప్పింది. ఇందులో భాగంగా ఉన్న 25 పార్లమెంట్ సీట్లలోనూ 21 22 సీట్లు వైసీపీ గంపగుత్తగా గెలుచుకునే అవకాశం ఉందని వెల్లడించింది. ఇదే సమయంలో టీడీపీ జనసేన కూటమికి 3 నుంచి 4 స్థానాలు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఇతరులు అనే టాపిక్కే లేదని చెప్పిన ఆసర్వే... ఏపీ లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభావం శూన్యం అని వెల్లడించింది. దీంతో... వైసీపీ శ్రేణుల్లో ఈ సర్వే ఫలితాలు సరికొత్త ఉత్సాహాన్ని తెచ్చాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక సరాసరిన వీటిని అసెంబ్లీ స్థానాలకు కన్వర్ట్ చేసి చూసుకుంటే... 175 స్థానాల్లోనూ వైసీపీకి 147 నుంచి 154 స్థానాలు వచ్చే అవకాశం ఉండగా... టీడీపీ జనసేన కూటమికి 21 నుంచి 28 స్థానాలు వచ్చే అవకాశం ఉంది.

# ఉత్తరాంధ్ర నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేక సమావేశం

- ఉత్తరాంధ్రలో పాగవేయాలని భావిస్తున్న వైసీపీ
- 2019 ఫలితాలకు ఏమాత్రం తగ్గకుండా చూడాలి
- 34 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్రపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన తర్వాత ఉత్తరాంధ్రలో మళ్ళీ తిరిగి పాగవేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగా 2019 ఫలితాలకు ఏమాత్రం తగ్గకుండా త్వరలో జరగబోయే ఎన్నికల్లో విజయం సాధించేలా అడుగులు వేస్తోంది. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల 34 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో అనుసరించాల్సిన వ్యూహాలు, పోల్ మేనేజ్మెంట్, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఉన్న పార్టీ పరిస్థితి ఏంటి, నియోజకవర్గంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఇక ఎన్నికల్లో మూడు పార్టీలు ఏకమై వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన ముగిసిన నేపథ్యంలో అభ్యర్థులంతా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గాలకు సంబంధించి సమన్వయకర్తలే దాదాపుగా అభ్యర్థుల జాబితా ఉండే అవకాశం ఉందని అందులో భాగంగానే ప్రత్యేకంగా వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం తరువాత ఇకపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో మార్పులు ఉండబోవని సమావేశానికి హాజరైన వారే దాదాపు అభ్యర్థులనే సంకేతాలను బలంగా ప్రజల్లోకి తీసుకుళ్లే ప్రయత్నం చేసింది. ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం.. తెలుగుదేశం పార్టీ బలంగా ఉందన్న ప్రచారానికి చెక్ పెట్టడం కోసమని అంటుంది వైసిపి అధిష్టానం. పరిపాలన రాజధానిగా విశాఖపట్టణాన్ని ప్రకటించిన నాటి నుంచి ఏపీ రాజకీయం మొత్తం ఉత్తరాంధ్ర ,అమరావతి కేంద్రంగా తిరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని నిరోధించేలా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని సజ్జలరామకృష్ణా రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

# సీఎం పదానికి అంబటి కొత్త అర్థాలు

- టీడీపీ, బీజేపీ పొత్తుపై వైసీపీ ఎటాక్
- తిట్టిన పార్టీతోనే పొత్తులా అంటున్న వైసీపీ
- టీడీపీకి కేఏ పాల్ పార్టీ తప్ప ఇంకేవీ మిగలేదన్న గుడివాడ



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

ఏపీ పాలిటిక్స్ శనివారం ఓ క్లారిటీకి వచ్చేశాయి. వచ్చే ఎన్నికల్లో యుద్ధం ఎవరెవరి మధ్య జరుగబోతోందనే దానిపై సగటు ఓటర్‌కు ఓ స్పష్టత వచ్చేసింది. టీడీపీ ఎన్డీఏ కూటమిలోకి చేరటంతో.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఓ వైపు.. వైసీపీ మరోవైపు మోహరించనున్నాయి. అయితే పొత్తులపై ఇన్నిరోజులుగా కొనసాగుతూ వచ్చిన సస్పెన్స్ ఈరోజుతో వీడిపోయింది. దీంతో టీడీపీపై విమర్శలు స్టార్ట్ చేసింది వైసీపీ. సింగిల్‌గా తమను ఎదుర్కొనే ధైర్యం లేకే కూటమిగా వస్తోందని విమర్శించింది. మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్‌నాథ్ టీడీపీ, బీజేపీ పొత్తుల మీద విమర్శలు గుప్పించారు. టీడీపీ తిరిగి ఎన్డీఏ కూటమిలోకి చేరటంపై ఏపీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు. టీడీపీ, జనసేన, బీజేపిది అనైతికమైన పొత్తు అని అంబటి రాంబాబు విమర్శించారు. తిరుపతి వచ్చిన అమిత్ షా మీద రాళ్లు వేయించిన చరిత్ర చంద్రబాబుదన్న అంబటి రాంబాబు.. ప్రత్యేక హోదా కాకుండా ప్యాకేజీ పేరిట పాచిపోయిన లడ్డూ ఇచ్చారంటూ పవన్ కేంద్రాన్ని విమర్శించిన సంగతిని గుర్తుచేశారు. ఇప్పుడు అదే బీజేపీతో పొత్తు పెట్టుకున్నారంటూ విమర్శించారు. పొత్తు ప్రకటన తర్వాత శనివారం మీడియాతో మాట్లాడిన అంబటి రాంబాబు.. ఎవరెన్ని పొత్తులు చేసినా, ఎన్ని ఎత్తులు వేసినా వచ్చే ఎన్నికల్లో వైసీపీదే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రిగా జగన్ ఉండాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారు. ఎంతమంది వచ్చినా గెలుపు వైఎస్ఆర్‌సీపీదే. ఢిల్లీలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అమిత్ షా కాళ్లమీద పడ్డారు. వాళ్లు అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకునే రకం" అంటూ అంబటి రాంబాబు విమర్శించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీచేస్తారని తనకు ముందే తెలుసన్నారు అంబటి రాంబాబు. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అయితే తనకు ఇబ్బంది వస్తుందనే భయంతోనే చంద్రబాబు కుట్రలు చేశారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలు రావన్న అంబటి రాంబాబు.. చంద్రబాబు వెంట వెళ్తే కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు.

# ఎంపీగా పోటీ చేయనున్న పవన్ కళ్యాణ్ ..?

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**



ఎన్డీయేలోకి టీడీపీ చేరికపై ఓ క్లారిటీ వచ్చింది. శనివారం కేంద్ర మంత్రి అమిత్ షాతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ మరోసారి చర్చలు జరిపారు. అమిత్ షాతో గంటపాటు జరిగిన భేటీలో ఎన్డీయేలోకి తెలుగుదేశం పార్టీ తిరిగి చేరటం సహా.. పొత్తులో బీజేపీకి ఇచ్చే సీట్లు విషయమై మూడు పార్టీల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ నిర్ణయించాయి. అలాగే సీట్ల కేటాయింపుపై మూడు పార్టీల మధ్య అవగాహన కుదిరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే త్వరలోనే ఢిల్లీలో జరిగే ఎన్డీయే భేటీకి టీడీపీ సైతం హాజరుకానున్నట్లు తెలిసింది. మరోవైపు పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేస్తారనే ప్రచారం గత కొన్నిరోజులుగా నడుస్తోంది. ఎమ్మెల్యే, ఎంపీగా రెండుచోట్లా పోటీ చేస్తారనే వార్తలూ వచ్చాయి. అయితే బీజేపీ పెద్దల సూచనతో పవన్ కళ్యాణ్ కాకినాడ నుంచి ఎంపీగా పోటీచేయడం ఖాయమని తెలుస్తోంది. అలాగే మంత్రివర్గంలోకి కూడా తీసుకుంటారనే వార్తలు వస్తున్నాయి.

# టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు ఖరారు

- వివరాలు వెల్లడించిన కీలక నేత
- సీట్ల లెక్కలపై త్వరలోనే సంయుక్త ప్రకటన
- టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ వెల్లడి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కుదిరింది. ఎన్నికల్లో మూడు పార్టీలూ కలిసి పోటీ చేస్తాయని టీడీపీ నేత కనకమేడల రవీంద్ర కుమార్ వెల్లడించారు. శనివారం ఉదయం కేంద్ర మంత్రి అమిత్ షా నివాసంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్.. అమిత్ షాతో భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. పొత్తులు, సీట్ల కేటాయింపు, ఏపీలో రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. అనంతరం సమావేశం వివరాలను కనకమేడల రవీంద్ర కుమార్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ నిర్ణయించాయని అన్నారు. అయితే సీట్ల లెక్కలపై మూడు పార్టీలు కలిసి ప్రకటన విడుదల చేస్తాయని కనకమేడల వివరించారు. మూడు పార్టీలు కలిసి ఏ పరిస్థితుల్లో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందనే వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కనకమేడల వివరించారు. అలాగే పార్టీల బలాబలాలు, గెలుపు ప్రాతిపదికగా మూడు పార్టీలు పొత్తుకు అంగీకరించాయని చెప్పారు. దాని ప్రకారమే సీట్ల షేరింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు సీట్ల లెక్కలపైనా మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన వచ్చింది. టీడీపీ 145 అసెంబ్లీ, 17 ఎంపీ సీట్లలో పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



# వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి తండ్రిపై దాడి

- కడప జిల్లాలో దస్తగిరి తండ్రిపై దాడి
- వైసీపీకి చెందినవారేనని ఆరోపణలు
- ఆస్పత్రిలో చేరిన హాజీవలి పీరా

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి ఘటన కలకలం రేపింది. శుక్రవారం రాత్రి పులివెందుల సమీపంలోని నామాలగుండు దగ్గర శివరాత్రి జాగరణ కోసం వెళ్లిన దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిని కొందరు అడ్డుకున్నారు. సీఎం జగన్‌పై పోటీ చేసేంత ధైర్యం దస్తగిరికి ఉందా అంటూ దాడికి పాల్పడ్డారని బాధితులు చెబుతున్నారు. తీవ్రగాయాలైన హాజీవలిని పులివెందుల ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పులివెందుల పోలీసులకు దస్తగిరి తండ్రి ఫిర్యాదు చేశాడు. ఈ దాడి ఘటనపై సీనియర్ లాయర్, జై భీమ్ భారత్ పార్టీ చీఫ్ జడ శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల నుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై పోటీ చేసే మొనగాడా అంటూ దస్తగిరి తండ్రిపై విచక్షణారహితంగా దాడి చేసి చంపటానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రయత్నించారని మండిపడ్డారు. దస్తగిరి పోటీలో నుంచి విరమించుకోకపోతే కుటుంబం మొత్తాన్ని హతమారుస్తామంటూ హెచ్చరించారన్నారు. దస్తగిరి గత వారం జై భీమ్ రావ్ భారత్ పార్టీలో దస్తగిరి చేరిన విషయాన్ని గుర్తు చేశారు. దస్తగిరి అభ్యర్థిత్వంపై ఏమీ చేయలేకదస్తగిరి కుటుంబ సభ్యులపై దాడి చేయటం దారుణమన్నారు. వెంటనే దస్తగిరి కుటుంబ సభ్యులందరికీ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి ఘటనపై 12న సీబీఐ కోర్టులో పిటిషన్ వేస్తామన్నారు. అవినాష్ రెడ్డి బెయిల్ క్యాన్సిల్ చేయవలసిందిగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

# ప్రభుత్వాన్ని చూసి ప్రజలు భయపడడం ఏంటి?

- మూడు పార్టీల రాజకీయ కూటమి ఏర్పాటు
- ఈ నెలలోనే ప్రచారం ప్రారంభిస్తామన్న చంద్రబాబు
- ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కంటే భయం ఎక్కువగా ఉంది

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**


ఏపీలో టీడీపీజనసేనబీజేపీ రాజకీయ కూటమి ఏర్పడింది. గత కొంతకాలంగా ప్రతిపాదనల దశలో ఉన్న మూడు పార్టీల పొత్తు నేడు ఖరారైంది. ఈ నేపథ్యంలో, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్పందించారు. మరి కొన్నిరోజుల్లో ఎన్నికల షెడ్యూల్ రానున్నందున, మూడు పార్టీలు కలిసి ఈ నెలలోనే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాయని వెల్లడించారు. ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేస్తుందో రెండ్రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కంటే భయం ఎక్కువగా ఉందని అన్నారు. ప్రభుత్వాన్ని చూసి ప్రజలు భయపడడం ఏంటి? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకునే మైనారిటీ సోదరులు తమకే ఓటేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కొన్ని నెలల కిందట తనను అరెస్ట్ చేసినప్పుడు భౌతికంగా లేకుండా చేయాలని చూశారని చంద్రబాబు ఆరోపించారు. జగన్ వంటి రాజకీయనేతను ప్రపంచంలో ఎక్కడా చూసి ఉండరని వ్యాఖ్యానించారు



# మార్చి 17న ఏపీకి ప్రధాని నరేంద్ర మోదీ

- ఏపీలో పొత్తులపై బీజేపీ అధికారిక ప్రకటన
- టీడీపీని ఎన్డీఏలోకి స్వాగతించిన జేపీ నడ్డా
- మళ్లీ ఎన్డీఏ గూటికి టీడీపీ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**



ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు పొడిచింది. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. గత నెలరోజుల నుంచి జరుగుతున్న సంప్రదింపుల తర్వాత ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ తిరిగి చేరింది. ఈ విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తొలుత తెలియజేశారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చంద్రబాబు, టీడీపీలను ఎన్డీఏలోకి ఆహ్వానిస్తూ ట్వీట్ చేశారు ఎన్డీఏ కుటుంబంలోకి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లను ఆహ్వానిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి దేశ, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని జేపీ నడ్డా ట్వీట్ చేశారు. అలాగే సీట్ల కేటాయింపులపైనా త్వరలో తెలియజేస్తామని చెప్పారు. మరోవైపు ఆరేళ్ల తర్వాత టీడీపీ తిరిగి ఎన్డీఏ కూటమిలోకి చేరిన నేపథ్యంలో ప్రధాని మోదీని ఏపీకి తీసుకురావాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిసింది. మార్చి 17న చిలకూరిపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధినేత చంద్రబాబు స్వయంగా పార్టీ నేతలకు తెలియజేశారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని, ఏర్పాట్లు చేయాల్సిందిగా స్థానిక నేతలకు చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. షెడ్యూల్ కారణంగా కుదరకపోతే మార్చి 18న సభను నిర్వహించేందుకు టీడీపీ శ్రేణులు రెడీ అవుతున్నాయి.

# బాబాయి మర్డర్ మిస్టరీ వీడుతుందనే బెదిరింపులు

**కింజరాపు అచ్చెన్నాయుడు • దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడి • జగన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడన్నారు**



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడికి పాల్పడ్డారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బాబాయి బాత్రూం మర్డర్ కేసు మిస్టరీ వీడుతుందనే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరని జగన్ తెలుసుకోవాలన్నారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఒకవైపు చెల్లెల్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో జగన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడన్నారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాలకు, అకృత్యాలకు కాలం చెల్లిందన్నారు. వైఎస్ ఫ్యామిలీ నాలుగైదు దశాబ్దాలుగా పులివెందులను శాసించారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి ముసుగు తొలగిపోవడంతో పులివెందుల ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారన్నారు. ఆ ఫ్రస్టేషన్లో దాడులకు తెగబడుతున్నాడన్నారు. కేసులు, దాడులు, దౌర్జన్యాలతో భయపెట్టి కాలం నెట్టుకు రావాలని చూస్తున్నారన్నారు. వివేకా హత్యకు గొడ్డలి అందించిన చేయి ఎవరిదో దస్తగిరి రెండు రోజుల క్రితం బయటపెట్టాడని అచ్చెన్నాయుడు తెలిపారు.










# మురిపిస్తున్న రియల్ ఎస్టేట్ ప్రదర్శన

## హైటెక్స్ వేదికగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో
## రెండో రోజున పెరిగిన సందర్శకుల తాకిడి
## కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు

### 90శాతానికి పైగా క్రెడాయ్ ప్రాపర్టీలే..



కొనుగోలుదారులకు నాణ్యమైన, అన్ని అనుమతులు, నిర్మాణ ప్రమాణాలతో కూడిన ప్రాజెక్టులను అందించడమే లక్ష్యంగా క్రెడాయ్ హైదరాబాద్ 13వ ఎడిషన్ ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నాం. హైదరాబాద్‌లో స్థిరపడాలని భావించే ప్రతి ఒకరికి అనువైన రెసిడెన్షియల్ ప్రాజెక్టులను అందించే వేదికగా ఈ ప్రాపర్టీ షో నిలుస్తోంది. ఇక నగరం మొత్తం తిరగాల్సిన పని లేకుండా ఒకే చోట నచ్చిన రీతితో కొనుగోలుదారుల జీవనశైలికి అనువైన స్థిరాస్తులను కొనుగోలు చేసే విధంగా 90శాతానికి పైగా క్రెడాయ్ సభ్యుల ప్రదర్శించడంతో తమ ప్రాపర్టీ షోకు ఆదరణ వస్తుంది. గతంలో తాము నిర్వహించిన ప్రాపర్టీ షోకు కనీసం 50-60 వేల మంది సందర్శించారు. ఇప్పుడు కూడా అదే తరహా ఆదరణ వస్తున్నది. ఇక బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించాలనే లక్ష్యంతో పెట్టుబడులను ఆకర్షిస్తూ... ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా కొనుగోలుదారులు ప్రాజెక్టులను ఎంచుకునే వీలు ఉంటుంది.
- వి. రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్.




### క్రెడాయ్ ప్రాపర్టీ షోకు ప్రత్యేక గుర్తింపు



క్రెడాయ్ నిర్వహించే ప్రాపర్టీ షోలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. కొనుగోలుదారులు మంచి స్థిరాస్తి ప్రాజెక్టులను ఎంపిక చేసుకునేందుకు 300కు పైగా ప్రాజెక్టులను ఒకే వేదికపైకి తీసుకురావడంతోనే ఈ ప్రాపర్టీ షో మరింత ఆదరణ పొందుతున్నది. గడిచిన రెండు దశాబ్ధాలుగా హైదరాబాద్ ప్రపంచస్థాయి మౌలిక వసతులతో దూసుకుపోతున్నది. టైర్-2, టైర్-3 ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి వలసలు పెరుగుతున్న క్రమంలో... ఆపర్డబుల్ రెసిడెన్సియల్ ప్రాజెక్టులను అందించేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించగలిగితే... నిర్మాణ రంగంతోపాటు, కొనుగోలుదారులకు మరింత లబ్ధి చేకూరుతుంది. - ఎన్. జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్ హైదరాబాద్.




### హైదరాబాద్ రియాలిటీకి అంతర్జాతీయ ఖ్యాతి



మెరుగైన వసతులు, అంతకు మించిన మౌలిక వసతులు, విశాలమైన రోడ్లు, వేల కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్ నగరం దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే ముందు వరుసలో ఉంది. వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాను హైదరాబాద్ నగరంలో కల్పించడం కోసం చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలు కార్యారూపంలోకి రావడంతో నగరం రూపురేఖలే మారిపోతున్నాయి. దీంతో నిర్మాణ రంగంలో ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీ పడుతూ అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంటున్నది. క్రెడాయ్ నిర్వహించే ప్రాపర్టీ షోతో హైదరాబాద్ రియాలిటీకి ఉన్న సత్తా ఏమిటనేది, కొనుగోలుదారుల అభిరుచులు ఎలా ఉన్నాయనేది తెలుసుకునే అవకాశం ఏర్పడింది. ఇక హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడం రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగానికి అత్యంత సానుకూలమైన అంశం.
- జగన్నాథ రావు, జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్.



### రెండు నెలల్లో గృహ ప్రవేశం చేసేలా...

నగరవాసుల అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అందిస్తున్నాం. పుప్పాలగూడ, ఆల్కాపురి టౌన్ షిప్ వద్ద నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులలో అందిస్తున్న అమెనిటీస్‌తో సాధారణ రెసిడెన్షియల్ ప్రాజెక్టుల నుంచి మొదలుకుంటే లగ్జరీయస్ ప్రాజెక్టులను ఈఐపీఎల్ మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. ఇక ప్రాపర్టీ షోకు వచ్చే సందర్శకులు కూడా ఎక్కువగా 1200 చదరపు అడుగులకు పైగా ఉండే రెసిడెన్షియల్ ఫ్లాట్లను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. నిజానికి తమ స్టాల్‌ను సందర్శించిన కస్టమర్లకు నచ్చిన విధమైన ప్రాజెక్టులను అందించడంలో చూపుతున్నాం. అదేవిధంగా రెండు నెలల కాల వ్యవధిలోనే గృహ ప్రవేశం చేసే విధంగా తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన పుప్పాలగూడలోని ఈఐపీఎల్ ప్రాజెక్టు కొనుగోలుదారులకు సరైన వేదికగా నిలుస్తోంది.
- టీ. పవన్ సింగ్, మేనేజర్ ఈఐపీఎల్ సేల్స్ అండ్ మార్కెటింగ్



### విల్లా, విశాలమైన ప్రాజెక్టులకు ఆదరణ

క్రెడాయ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోకు సందర్శకుల నుంచి మంచి స్పందన వస్తున్నది. వీకెండ్ కావడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రాజెక్టులను తెలుసుకునేందుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా రెండు రోజులుగా వచ్చిన కస్టమర్ల మూడ్‌ను గమనిస్తే హైదరాబాద్ కేంద్రంగా విల్లా, విశాలమైన ప్రాజెక్టులకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. మా స్టాల్‌ను సందర్శించిన వారిలో మెజార్టీ జనాలు కూడా త్రిపుల్, విల్లా ప్రాజెక్టులను అడుగుతున్నారు. అదేవిధంగా ఏడాది లోపు గృహప్రవేశం చేసే వీలు ప్రాజెక్టులను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం రెడీ టూ మూవ్ ప్రాజెక్టులలో రాజపుష్ప ప్రావెన్షియా ఏడాది కాలంలో కస్టమర్లకు అందించేలా నిర్మాణం జరుగుతుంది. అదేవిధంగా తెల్లాపూర్‌లోని ఇంపీరియా ప్రాజెక్టులో కొనుగోలు చేస్తే ఏడాదిన్నర కాలంలోనే గృహ ప్రవేశం చేయవచ్చు. రెండున్నర ప్రిస్టీనియా ప్రాజెక్టుతో కస్టమర్లకు అనువైన ప్రాజెక్టులను రాజపుష్ప అందిస్తోంది.
వెంకట్ రెడ్డి, మార్కెటింగ్ జీఎం, రాజపుష్ప ప్రాపర్టీస్

**విశాలభారతి, హైదరాబాద్ :**
హైటెక్స్ వేదికగా కొలువుదీరిన క్రెడాయ్ ప్రాపర్టీ షోకు అనూహ్య స్పందన వస్తోంది. తొలి రోజున మహాశివరాత్రి కావడంతో కొంత సందర్శకుల రద్దీ స్వల్పంగానే ఉన్నప్పటికీ... శనివారం ఉదయం నుంచే తాకిడి మొదలైంది. నేటితో 13వ ఎడిషన్ క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ముగియనున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో విజిట్ అయ్యే అవకాశం ఉందని నిర్వహకులు చెబుతున్నారు. హైదరాబాద్ వాసులతోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాలు, ఏపీలోని పలు ప్రాంతాల నుంచి హైదరాబాద్ ప్రాపర్టీ షోను వీక్షించే సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, వచ్చిన వారిలో ఎక్కువ రెడీ టూ మూవ్ ప్రాజెక్టులను కొనేందుకు మొగ్గుచూపుతుండగా... బిల్డర్లు ప్రదర్శించిన ప్రాజెక్టులకు మంచి స్పందన వస్తుందని కస్టమర్ల ఫుట్ ఫాల్ సంతృప్తితో ఉన్నారు.
విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో సొంతింటి కలలను సాకారం చేసే సాధారణ ఫ్లాట్ల నుంచి మొదలుకుంటే... ఆల్ట్రా లగ్జరీయస్ ప్రాజెక్టులతో 100కు పైగా నగరంలోని బిల్డర్లు, ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రాజెక్టులను క్రెడాయ్ హైదరాబాద్ 13వ ఎడిషన్ ప్రాపర్టీ షో ప్రదర్శించారు. వీటితోపాటు బ్యాంకింగ్, ఇంటీరియర్ సేవలు అందించే సంస్థలు కూడా సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. హైటెక్స్ వేదికగా ప్రదర్శించిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆదివారంతో ముగియనుండగా.. తెలంగాణ వ్యాప్తంగా సొంతింటి కలలను కోసం ఆరాటపడుతున్న వారిని ఎంతగానో ఆలరిస్తున్నది.

**రియాలిటీకి సరైన వేదిక...**
కొనుగోలుదారుల విశ్వాసాన్ని పొందడటంలో క్రెడాయ్ హైదరాబాద్ నిర్వహించే ప్రాపర్టీ షో ముందు వరుసలో ఉంటుంది. గతంలో నిర్మించినదైనా... తాజాగా అందుబాటులో ఉన్న ప్రాపర్టీ షోలను సందర్శించేందుకు వినియోగదారులు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. కొనుగోలుదారుల అభిరుచికి తగినట్లుగా, అన్ని నిర్మాణాల అనుమతులు, రేరా వంటి నిబంధనలు పాటించే ప్రాజెక్టులను మాత్రమే అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో ఈసారి ఎడిషన్ రియాల్టీ రంగంలోనే ప్రత్యేకంగా నిలుస్తోంది. అదేవిధంగా స్థిరాస్తి కొనుగోలు చేసేవారికి నాణ్యత ప్రమాణాలతో నిర్మించిన ప్రాజెక్టులను అందించడమే లక్ష్యంగా ఈ ప్రాపర్టీ షోను డిజైన్ చేసినట్లుగా నిర్వాహకులు వెల్లడించారు. ఇక మారుతున్న నగరవాసుల అభిరుచికి తగినట్లుగా ఉండే ప్రాజెక్టులను ఒకే వేదికపై తీసుకురావడంతో ఈ ప్రాపర్టీ షోతో క్రెడాయ్ హైదరాబాద్ మరింత విశ్వసనీయతను దక్కించుకుంటున్నది. ఇటీవల కాలం నగరంలో చోటుచేసుకున్న రియాల్టీ మోసాలతో... ఈ రంగంపై కొంత ప్రభావం పడింది. అదే సందర్భంలో వచ్చిన అసెంబ్లీ ఎన్నికలు, నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడం మరో నెల రోజుల వ్యవధిలోనే పార్లమెంటరీ ఎన్నికల హడావిడి కారణంగా క్రయ విక్రయాలు సాధారణంగానే జరుగుతున్నాయి. ఈ క్రమంలో వచ్చే ఆర్థిక సంవత్సరాన్ని ప్రభావితం చేసేలా క్రెడాయ్ హైదరాబాద్ నిర్వహించిన ప్రాపర్టీ షోకు జనాల నుంచి భారీ స్పందన రావడంతో ఫెయిర్ ప్రాపర్టీలను పొందేందుకు ఇదే సరైన అవకాశంగా భావిస్తున్నారు.

**మారుతున్న కొనుగోలుదారుల అభిరుచి...**
హైదరాబాద్ వేదికగా అందుబాటులోకి వస్తున్న మెరుగైన వసతులు, ఆధునిక రవాణా సదుపాయాలతోపాటు, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో యావత్ తెలంగాణతోపాటు దేశం నలుమూలాల నుంచి హైదరాబాద్‌లో ఉపాధి కోసం వచ్చే వారి సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నిర్మాణ సంస్థలు కూడా ఆఫర్డబుల్ రేంజ్ ప్రాజెక్టులను నుంచి ఆల్ట్రా లగ్జరీ విల్లాలను మార్కెట్లోకి తీసుకు వస్తున్నాయి. ప్రస్తుతం కొలువుదీరిన రియాలిటీ షోలోనూ అన్ని రకాల ప్రాజెక్టులను ప్రదర్శించగా... కొనుగోలుదారుల అభిరుచులను నిర్మాణ సంస్థలు గుర్తించే వెసులుబాటు దొరికింది. తాజా ప్రాపర్టీ షోలోనూ కొనుగోలుదారులు వినూత్నమైన ప్రాజెక్టుల గురించి ఎంక్వైరీ చేస్తున్నారని, ముఖ్యంగా విలాసవంతమైన, విశాలంగా ఉండే డబుల్, త్రిపుల్ బెడ్రూం ఇండ్లకు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా మోడ్రన్ లైఫ్‌ను ప్రతిబింబించే విల్లా ప్రాజెక్టులలో స్టాండర్డ్ సెమి గేటెడ్ కమ్యూనిటీ విల్లాలతోపాటు రూ. 10 కోట్లు విలువ చేసే లగ్జరీ విల్లా, హైరైజ్ ప్రాజెక్టుల గురించి కొనుగోలుదారులు చూడటం మారుతున్న కొనుగోలుదారుల అభిరుచికి నిదర్శనమని నిర్మాణ సంస్థలు చెబుతున్నాయి.

**రెడీ టూ మూవ్ ప్రాజెక్టులకు ఆదరణ...**
ప్రస్తుతం హైదరాబాద్‌లో రియాలిటీ ట్రెండ్ ప్రకారం రెడీ టూ మూమ్ ప్రాజెక్టులలో ఇండ్లను కొనేందుకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. గత కొంత కాలంగా హైదరాబాద్ చుట్టూరా విస్తరిస్తున్న కొత్త రెసిడెన్షియల్ జోన్లు, అందుబాటులోకి వాణిజ్య వ్యాపార కేంద్రాలు, మార్కెట్‌లో ఉన్న ధరలు, అందుబాటులో ఉన్న లోన్ ఫెసిలిటీల గురించి తెలుసుకుంటూ సొంతింటికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన నితిన్ కుమార్ వెస్ట్ సిటీ కేంద్రంగా ఉండే లగ్జరీయస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టుల కోసం ఆరాతీయగా... పటాన్ చెరు, నెక్నాంపూర్, అమీన్ పూర్, తెల్లాపూర్ వంటి ప్రాంతాలకు సమీపంలో ఉండే ప్రాజెక్టుల కోసమే మొదటిసారిగా ప్రాపర్టీ షోకు హాజరైనట్లుగా వివరించారు. అయితే తాను ఈ ప్రాపర్టీ షోకు రావడం మూలాన సరైన ప్రాపర్టీకి, మార్కెట్‌లో ఉన్న ధరలు, నిర్మాణ సంస్థలు ఇచ్చే సౌకర్యాలపై సమగ్రమైన సమాచారం పొందే అవకాశం దొరికిందన్నారు.












విశాల భారతి Real Talk
రియల్ టాక్
REAL TALK
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com





ప్రాజెక్టు పేరు : వాసవి భువీ

| విస్తీర్ణం : | ఫ్లాట్ సైజ్ : | మొత్తం ఫ్లాట్ల సంఖ్య : | ఓపెన్ స్పేస్ : మొత్తం విస్తీర్ణంలో | టవర్ల సంఖ్య : | ఫ్లోర్లు : |
|---|---|---|---|---|---|
| 10.65 ఎకరాలు | 2,2.5,3 బీహెచ్‌కే | 1208 | 65% | 8 | 17 |




ప్రాజెక్టు పేరు : వాసవి ఆవాసా

| విస్తీర్ణం : | బిల్డింగ్ రకం: | యూనిట్ సైజ్ : | యూనిట్ల సంఖ్య : |
|---|---|---|---|
| 6.27 ఎకరాలు | లగ్జరీ విల్లా మోడల్ | 4500-4670 చదరపు అడుగుల లగ్జరీ విల్లా | 59 |

# భువీపై వెలసిన విలాసాల ఆవాసం

- నార్త్ సిటీ కేంద్రంగా వాసవి గ్రూప్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు
- లగ్జరీ విల్లాలతోపాటు, మోడ్రన్ లైఫ్ స్టైల్ కు అనుగుణంగా హైరైజ్ ప్రాజెక్టు
- కొంపల్లి కేంద్రంగా అందుబాటులోకి వచ్చిన వాసవి ఆవాస, వాసవి భువీ

**విశాలభారతి, హైదరాబాద్ :**

వరల్డ్ క్లాస్ నిర్మాణ శైలితో నగర వాసులకు లగ్జరీయస్ ప్రాజెక్టులను అందించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవి గ్రూప్... పోటీదారుల కంటే ఒక అడుగు ముందే ఉంటుంది. ఇప్పటివరకు చేపట్టిన ప్రాజెక్టులు గానీ, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులను గమనిస్తే అదే విషయాన్ని స్పష్టం అవుతుంది. హైదరాబాద్ అంటే కేవలం ఐటీ కారిడార్ మాత్రమే కాదనీ చెబుతూనే... అంతకు మించిన మెరుగైన వసతులు, అభివృద్ధికి ఆస్కారం ఉన్న ప్రాజెక్టులు హైదరాబాద్ నగరంలో కొకొల్లలుగా ఉన్నాయని చెబుతుంది. కస్టమర్ల దృష్టిని ఆకర్షిస్తూ రియల్ మార్కెట్‌లో సరికొత్త ప్రాజెక్టులతో దూసుకుపోతుంది. నగరం నలువైపులా ప్రాజెక్టులు చేపడుతూనే ఎమర్జింగ్, అప్ కమింగ్ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని సరికొత్త ప్రాజెక్టులను మార్కెట్‌లోకి తీసుకురావడంలో వాసవి గ్రూప్ ముందు వరుసలో ఉంటుంది. ఇప్పటివరకు ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలుకుంటే లగ్జరీయస్ హైరైజ్ ప్రాజెక్టులలోపాటు, అపర్డబుల్ రేంజ్‌లోనే విలాసవంతమైన జీవనాన్ని అందించే సొంతింటిని కొనుగోలుదారులకు అందించడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఈ క్రమంలోనే నార్త్ సిటీ కేంద్రంగా విస్తరిస్తున్న కండ్లకోయ ఐటీ కారిడార్‌కు సమీపంలో అన్నివర్గాలకు అనువుగా ఉండేలా లగ్జరీ విల్లా ప్రాజెక్టు, హైరైజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులను వాసవి ఆవాసా, వాసవి భువి బ్రాండింగ్ వాసవి గ్రూప్ తాజాగా ఆవిష్కరించింది.

కొంపల్లికండ్లకోయ ఐటీ కారిడార్ సమీపంలో శరవేగంగా విస్తరిస్తున్న రెసిడెన్షియల్ జోన్‌కు అనుగుణంగా లగ్జరీయస్ ప్రాజెక్టులను వాసవి గ్రూప్ వాసవి ఆవాసా, వాసవి భువీ పేరుతో ఆవిష్కరించింది. లగ్జరీ విల్లా ప్రాజెక్టుతోపాటు, మోడ్రనైజ్డ్ హైరైజ్ ప్రాజెక్టులను కస్టమర్ల ముందుకు తీసుకువచ్చింది. ఇప్పటికే నిర్మాణ పనులు శరవేగంతో చేపడుతుంది. కొంపల్లి మున్సిపాలిటీకి సమీపంలో అవుటర్ రింగు రోడ్డుకు 2.4 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టులను లాంచ్ చేయడంతో నగరం నలువైపులా వాసవి గ్రూప్ ప్రాజెక్టులు కొలువుదీరి ఉన్నాయి. గడిచిన మూడు దశాబ్ధాల కాలంగా నిర్మాణ రంగంలో ఎన్నో ప్రాజెక్టులతో వేలాది మంది కస్టమర్లకు చేరువైన వాసవి గ్రూప్ చేపట్టిన తాజా ప్రాజెక్టు నార్త్ సిటీలో అద్భుతమైన నివాస సముదాయానికి చిరునామాగా మారనుంది.



### యూనిక్ విల్లాలకు కేరాఫ్ వాసవి ఆవాసా...

ఇటీవల కాలంలో నగరం నలువైపులా లగ్జరీ విల్లాలకు ఆదరణ పెరగుతూనే ఉన్నది. రెసిడెన్షియల్ హైరైజ్ ప్రాజెక్టులకు సమానంగా విల్లా ప్రాజెక్టులలో నివాసానికి ఎంపిక చేసుకునే ట్రెండ్ నడుస్తోంది. అయితే నార్త్ సిటీలో పరిమితమైన విల్లాలతో లగ్జరీయస్ గేటెడ్ కమ్యూనిటీకి పునాది వేసింది. కండ్ల కోయ ఐటీ పార్క్, కొత్తగా ఏర్పాటైన కండ్లకోయ ఎలివేటెడ్ ప్రాజెక్టుతో రానున్న రోజుల్లో మోస్ట్ హ్యాపనింగ్ ఏరియాగా మారనున్న నేపథ్యంలో...పారిశ్రామిక రంగం కూడా శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నార్త్ సిటీలోనూ ప్రాజెక్టులను చేపట్టి నలువైపులా వాసవి ముద్రను వేసింది.

### బ్రాండ్ అంబాసిడర్ విక్టరీ వెంకటేష్...

నార్త్ సిటీ కేంద్రంగా చేపట్టిన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతోపాటు, వాసవి గ్రూప్ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నటుడు డీసెంట్ స్టార్ విక్టరీ వెంకటేష్ వ్యవహారించనున్నారు. ఇటీవల జరిగిన ఈ ప్రాజెక్టుల లాంఛింగ్ కూడా ఆయన చేతుల మీదుగా అట్టహాసంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి గృహ సముదాయాలను అందించే వాసవి గ్రూప్ తరుపున ఆయన ప్రచారకర్తగా వ్యవహారించనుండగా, ఈ రెండు ప్రాజెక్టులను ఆయన సమక్షంలోనే వాసవి లాంచ్ చేసింది.

### లగ్జరీయస్ హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ వాసవి భువీ...

కొంపల్లి సమీపంలో 10.65 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన హైరైజ్ లగ్జరీయస్ ప్రాజెక్టుగా వాసవి భువీ నిలవనుంది. మొత్తం 17 అంతస్తుల్లో ఉండే 8 టవర్లను నిర్మిస్తుండగా, ప్రీమియం 2, 2.5, 3 బీహెచ్‌కే లగ్జరీ ఫ్లాట్లను మార్కెట్లోకి రానున్నాయి. మొత్తం 1208 యూనిట్లతో విశాలమైన రెండు భారీ క్లబ్ హౌజ్‌లూ, కిడ్స్ ప్లే జోన్, యాంపీ థియేటర్, జిమ్, సిమ్మింగ్ పూల్, యోగా స్టేషన్, ఇండోర్ స్టేడియం వంటి ఆధునాతన సౌకర్యాలతో వాసవి భువీ అందుబాటులోకి రానుంది.




### విశ్వసనీయమైన ప్రాజెక్టులకు వాసవి చిరునామా...



విశ్వసనీయమైన ప్రాజెక్టులకు వాసవి గ్రూప్ చిరునామాగా నిలుస్తోంది. గడిచిన 30ఏళ్లుగా లక్షలాది అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన ప్రాజెక్టులే తమ పనితీరుకు నిదర్శనం. ఇక ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ కేంద్రంగా సామాన్యుడికి అందుబాటులో ఉండే ధరల్లో ప్రాజెక్టులను నిర్మించిన, సొంతింటి కలలను సాకారం చేయగలిగాం. ఇప్పటి వరకు నిర్మించిన, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులన్నీ కంటే ఎంతో వినూత్నంగా, అప్ కమింగ్ ఐటీ క్లస్టర్‌ను పరిగణనలోకి తీసుకుని చేపట్టిన ప్రాజెక్టులే వాసవి ఆవాసా, వాసవి భువి ప్రాజెక్టులు. ఈ రెండు కూడా కొనుగోలుదారులకు విలాసవంతమైన జీవనానికి అనువైన నివాస సముదాయాలే. డ్రీమ్ హౌజ్‌లను అందించాలనే లక్ష్యంతో 10ఎకరాల విస్తీర్ణంలో 17 అంతస్తుల్లో నిర్మిస్తున్న వాసవి భువీ ఈ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకంగా నిలవనుంది. వాసవి ఆవాస నార్త్ సిటీలోనే అత్యంత విలాసవంతమైన విల్లా ప్రాజెక్టును కస్టమర్లకు అందిస్తున్నాం. పరిమితమైన సంఖ్యలో ప్రశాంతమైన వాతావరణంలో జీవితాన్ని ఆస్వాదించాలనుకునే వారికి అనువుగా చేపట్టి ఈ ప్రాజెక్టు కొనుగోలుదారులను సొంతింటి కలను సాకారం చేయడంతోనే ఒక మంచి ఇంటిని సొంతం చేసుకున్నాననే భావన కలిగిస్తోంది.

**- యెర్రం విజయ్ కుమార్, వాసవి గ్రూప్ ఫౌండర్, సీఎండీ**

### కస్టమర్లకు నచ్చేలా కొత్త ప్రాజెక్టులు



కస్టమర్ల అభిరుచికి తగినట్లుగా ప్రాజెక్టులను నిర్మించడంలో వాసవి గ్రూప్ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది. దీనికి తోడు వైవిధ్యమైన నిర్మాణ శైలితో, నాణ్యమైన ప్రాజెక్టులను చేపట్టడంలో ప్రాధాన్యతనిస్తున్నాం. అదే ఇన్నాళ్లుగా ఈ రంగంలో తమను మార్కెట్‌లో లీడర్లను చేసింది. ఇక కొత్తగా లాంఛ్ చేసిన రెండు ప్రాజెక్టులు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోని ప్రశాంతమైన జీవనాన్ని ఆస్వాదించాలనే తమ ప్రాజెక్టుల ద్వారా అందించాలనే లక్ష్యంతో చేపడుతున్నాం. ఆవాస, భువీ రెండు ప్రాజెక్టులు కూడా వాసవి చేపట్టిన అన్ని ప్రాజెక్టుల కంటే ఎంతో ప్రత్యేకమైనవిగానే నిలిచేలా మార్కెట్లోకి తీసుకువస్తున్నాం.

**- సౌమ్య చందా, డైరెక్టర్ వాసవి గ్రూప్**

### వరల్డ్ క్లాస్ నార్త్ సిటీకి వాసవితో నాంది



అవుటర్ రింగు రోడ్డుకు సమీపంలో జాతీయ రహదారికి చేరువగా నార్త్ సిటీలో విస్తరిస్తున్న వరల్డ్ క్లాస్ అప్ కమింగ్ ఐటీ కారిడార్‌ను లక్ష్యంగా చేసుకుని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే ధరల్లో చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులే వాసవి ఆవాసా, వాసవి భువీ. ఈ రెండు ప్రాజెక్టులు కూడా కొనుగోలుదారులను సరికొత్త లోకంలోకి తీసుకుపోతాయి. ప్రశాంతమైన వాతావరణంలో, 65శాతానికి పైగా ఉండే పచ్చదనంలో ప్రకృతి ఒడిలో సేదతీరిన భావన కలిగేలా ప్రాజెక్టుల ఆర్కిటెక్చర్ ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా రానున్న ఎలివేటెడ్ కారిడార్‌తో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోనుంది. అయితే శరవేగంగా విస్తరిస్తున్న నార్త్ సిటీ మార్కెట్‌లో ఈ ప్రాజెక్టులతో వాసవి లీడర్‌గా మారనుంది.

**- అభిషేక్ చందా, డైరెక్టర్ వాసవి గ్రూప్**

## పలువురు కౌన్సలర్లు బీజేపీ పార్టీలో చేరనున్నా

- గతంలో చంద్రారెడ్డిపై బిఆర్ఎస్ కౌన్సిలర్స్ అవిశ్వాసం
- పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి
- ఈటెలను కలిసిన చైర్మన్ చంద్రారెడ్డి



**విశాలభారతి,కీసర** : నాగారం మున్సిపాలిటి చైర్మన్ కౌకుట్లా చంద్రారెడ్డి, ఆయనతో పాటు పలువురు కౌన్సలర్లు బీజేపీ పార్టీలో చేరనున్నారు. ఇటీవల తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల్లో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి మల్లారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించడంతో ఆయన గెలుపు కోసం తనవంతుగా మున్సిపాలిటి ఛైర్మన్ చంద్రారెడ్డి కృషి చేశారు. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ధి సుధీర్ రెడ్డి ఛైర్మన్ పై ఎంత వత్తిడి తెచ్చిన పార్టీ విడకుండా ఉన్నారు. బిజెపి పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను ప్రకటించిన నేపథ్యంలో నాగారం మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎప్పటినుంచో బిఅర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే ఊహాగానాలు ఉన్నప్పటికీ, అనూహ్యంగా బిజెపి పార్టీలో చేరనున్నట్లు స్థానిక నేతలు పేర్కొంటున్నారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డిలు చంద్రారెడ్డి నివాసంలో కలిసిపార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసి త్వరలో పార్టీలో చేరనున్నట్లు తెలియజేశారు. ఇటీవల సొంత పార్టీ కౌన్సిలర్లు మున్సిపాలిటి చైర్మన్ చంద్రారెడ్డి పై అవిశ్వాసం పెట్టిన విషయం తెలిసిందే. అయితే సొంత పార్టీ కౌన్సలర్లు తనపై అవిశ్వాసం పెట్టితే మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పట్టించుకోకపోవడంతో పార్టీ మారే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటి చైర్మన్ పార్టీ మారితే బిఅర్ఎస్ పార్టీ తీవ్ర నష్టం కలిగిస్తుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

## ఆత్మహత్యలు వద్దు, వ్యవసాయం ముద్దు

- మంత్రి శ్రీధర్ బాబు
- రైతు కుటుంబాలకు అండగా వివేకానంద సేవ సమితి
- ప్రగతి పథంలో రాష్ట్రం బండి రమేష్..



**విశాలభారతి,కూకట్ పల్లి:** రైతులకు అదుకునుకేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కూకట్ పల్లి నియోజికవర్గం వివేకానంద సేవ సమితి ఆధర్వం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దేడ్డి ఎవుసం భాగుపడదని గుర్తు చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకువడం బాధాకరమని ఇక పై అటువంటి సంఘటనలు చోటుచేసుకోవద్దను ఆదేవున్ని ప్రార్థించారు.ఆర్థిక సమస్యలతో చతికిల బడిన రైతులు మానసికంగా కుంగిపోవయి ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఇలా చేసి కుటంబాలకు దూరం కావద్దని, వారికి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటే ఆ సమస్యలను జయించవచ్చని స్పష్టం చేశారు.

ఆత్మహత్యలకు పాల్పడిన వారి కుటుంబాలను ఆధుకునేందుకు వివేకానంద సేవ సమితి ముందుకు రావడం ,శాంతా బయోటెక్నిక్స్ చైర్మన్ కె వి వరప్రసాద రెడ్డి స్పందించడం తో కొద్దిమందికి భరోసాగా నిలిచారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. మరింత ప్రజలకు సేవ చేస్తాం. అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని చెప్పారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- సీఐ శ్రీనివాసరెడ్డి

**శాలిగౌరారం, విశాలభారతి:** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని శాలిగౌరారం సర్కిల్ సిఐ శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు.శాలిగౌరారం పోలీస్ స్టేషన్ ను అయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను, పరిసరాలను, క్రైం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులపై వాహన యజమానులపై కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. సర్కిల్ పరిధిలో లో క్రైం రేటు తగ్గిందన్నారు. శాంతి భద్రతల పరి రక్షణకు ప్రజలు సహకరించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్నేహ పూరిత వాతావరణం లో ఓట్లు వేసుకోవాలన్నారు. అవాంచనీయ సంఘటనలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అయన వెంట శాలిగౌరారం ఎస్. అవిలయ్య, హెడ్ కానిస్టేబుల్ జిల్లపల్లి శ్రీనివాస్,స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## కొండకల్ లో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 4

**శంకర్‌పల్లి, విశాలభారతి:** శంకర్‌పల్లి మండల పరిదిలోని కొండకల్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా శుక్రవారం క్రికెట్ టొర్నమెంట్ సిజన్ 4 నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టొర్నమెంట్ లో 24 జట్లు అవ్వ గా కొండకల్ విక్రమ్ టీం సభ్యులు మొదటి స్థానం లో విజేతలుగా నిలిచి రూ 21,000 ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. కొండకల్ తండా వినోద్ టీం సభ్యులు 2 వ స్థానంలో విజేతలుగా నిలిచి రూ 10,000 ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువత ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచినందుకు ఆనందంగా ఉందని విక్రమ్ టీం సభ్యులు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారిని శనివారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్లా చంద్రారెడ్డి సందర్శించారు.స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ,ఈ ఓ నరేందర్ రెడీ అందజేశారు.




## శాంతివనం పార్కులో అగ్ని ప్రమాదం

- ఆకతాయిల చేష్టలె
- మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ శాంతివనం పార్కులో ఆకతాయిల చేష్టలకు పార్కులో మంటలు చెలరేగాయి. స్తానికులు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం శనివారం మద్యాహ్నం పార్కులో ఓ వైపు మంటలు వ్యాపించాయని సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనె ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటానా ఫైర్ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.అకతాయిల చేష్టలతోనె మంటలు చెలరేగి ఉంటాయని కోందరు టికెట్ విషయంలో రోజు ఎవ్వరో ఓకరు తమతో గోడవలకు దిగుతున్నారని అందులో ఎవరో ఓకరి పనె అయ్యిఉంటుందని సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కోద్ది ప్రాంతంలో మంటలు చెలరేగాయని వెంటనె ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చెసారాని అన్నారు. అధికారులు స్పందించి రాబోవు వెసవి కాలం దృష్టిలో ఉంచుకుని లోపల పక్షులు నివసిస్తున్నయి కావున మరల ఇలా కాకుండా కట్టుదిట్టమేన చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు. విచారించి అసలు కారకులపై చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.



## అక్రమంగా పశువుల రవాణా

- చెక్పోస్ట్ వద్ద పట్టుకున్న పోలీసుల

**భద్రాచలం, విశాలభారతి:** ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన గుండాల కాలనీ గ్రామం నుండి పశువుల అమ్మకాలు జోరుగా సాగుతున్న క్రమంలో కాలనీవాసులు గమనించి వెంబడించగా భద్రాచలం చెక్పోస్ట్ వద్ద పోలీసులు కొందరు వ్యక్తులు పట్టుకొని విచారించగా పశువుల రవాణాకు సరైన ఆధారాలు లభించలేదు అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు పశువుల తరలించే వ్యక్తులను అడగగా వ్యవసాయం చేసే పశువులని తప్పుకునే ప్రయత్నం చేయగా నిలదీసే సరికి అసలు నిజం బయటకు చెప్పడం జరిగింది. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ టౌన్ పోలీస్ స్టేషన్ కి ఆ ఇద్దరు వ్యక్తులను తీసుకొని వెళ్లడం జరిగింది పశువులను పాలవంచ గోశాలకు తరలించారు ఇరువురుపై పట్టణ ఎస్సై కేసు నమోదు చేశారు.



## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ప్రిన్సిపాల్ నీలారాణి

**తుంగతుర్తి, విశాలాభారతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ నీలారాణి అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న తోటి ఉపాధ్యాయులకు మరియు వర్కర్లను శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజం లోని పురుషులతో సమానంగా స్త్రీలు ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ పరంగా మహిళలు ఎదుగుతూ వివిధ రంగాల్లో వివిధ హోదాలలో పనిచేయడం సంతోషదాయకమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వర్లు, వేణు గోపాల్, రవి, జోగ్యా, బిచ్యా ధర్మా మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం

**కోదాడ, విశాలభారతి:** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. చిలుకూరు మండల పరిధిలోని జానకి నగర్ తండాలో 5 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిలకు మొదటి ప్రాధాన్యతీస్తుందని అన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు విడుదల చేసినప్పుడు తెలిపారు. గ్రామంలో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భట్టు అమృ నాయక్, నరేంద్ర చారి, పవన్ కళ్యాణ్, రవికుమార్, రమేష్, శ్రీను, శ్యామ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## సృష్టికి మూలం స్త్రీ, అన్ని రంగాలలో ఉన్నత శక్తిలా ఎదగాలి

- గైనకాలజిస్ట్ డా. చైతన్య రెడ్డి

**శంకర్‌పల్లి, విశాలభారతి:** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని మెగా ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఉద్యోగులు మహిళ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మెగా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా. చైతన్య రెడ్డి మాట్లాడుతూ అసమానతలు తొలగించేందుకు చైతన్యవంతులై గొప్ప గొప్ప మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తూ మహిళలలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మదర్ థెరిస్సా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ సమాజంలో గుర్తుండి పోయిందని గుర్తు చేశారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.



## సైన్స్ అభివృద్ధికి ఆదినారాయణ విశేష కృషి

- పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు

**కోదాడ, విశాలభారతి**: మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ముంద్రా ఆదినారాయణ మృతి సమాజానికి తీరని లోటు అని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్థి సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణం లోని స్థానిక పెన్షనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన వారి సంతాప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి 20 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదికలో పనిచేస్తూ సమాజంలో మార్పు తెచ్చేందుకు వారు విశేషంగా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. చిన్నారుల్లో సైన్స్ పట్లఅభిరుచి కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి సైన్స్ అభివృద్ధికి వారు ఏనలేని సేవలు అందించారని వారి సేవలను స్మరించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, ఆంజనేయులు, జాఫర్, డీవిన్ స్వామి, పివి దుర్గా ప్రసాద్, రామ నర్సయ్య, బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

**నల్లగొండ, విశాలభారతి:** జిల్లా టీఎన్జీఓ యూనియన్ 2024 డైరీ మరియు క్యాలెండర్ ని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి టీఎన్జీఓ యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టి కి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి చేరే విధంగా కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తుందని అన్నారు. అనంతరం టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ నాగేల్ల మురళి మాట్లాడుతూ గత 9 ఏండ్లలో ఒకటో తారీఖు నాడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజులు కాకముందే మార్చి నెలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు నాడు జీతాలు అకౌంట్లో జమ చేయబడ్డాయని అందుకు మంత్రికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, టీఎన్గోస్ మాజీ అధ్యక్షులు ఎడుదొడ్ల వెంకట్రామి రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీఐ ను కలిసిన సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి

**శంకర్‌పల్లి,విశాలభారతి:** శంకర్‌పల్లి నూతన సీఐ మహమ్మద్ హబీబుల్లా ఖాన్ ను శనివారం పోలీస్ స్టేషన్ లో మండల సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐ మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమించిన ఎంతటి వారైనా సరే వారిపై చర్యలు తీసుకుని న్యాయం పక్షాన నిలబడాలని అన్నారు. సీఐను కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# ఓయూ ఉద్యోగి సత్యరాజ్ మృతి

- క్రమశిక్షణ గల ఉద్యోగి..రిజిస్ట్రార్



**విశాలభారతి,ఓయు:** ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిపాలనా భవన్ లో ఎఫ్ఓ పేషీ లో దాపేదర్ ( అటెండర్ ) గా పని చేస్తున్న సత్యరాజ్ ( 53 ) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలోనే మృతి చెందారు. సత్యరాజ్ ఎంతో క్రమశిక్షణ కలిగిన ఉద్యోగి అని వృత్తి పట్ల అంకితభావంతో పాటుగా సమయ పాలన ఉన్న, మృదుస్వభావి అని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. రిజిస్ట్రార్ శనివారం అంబర్ పెట్ లోని తిలక్ నగర్ లో సత్యరాజ్ నివాసం లో మృతదేహానికి నివాళులు అర్పించారు. పలువురు సహా ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు నేతలు అయినకు నివాళులు అర్పించారు. ఏప్రిల్ లో సత్యరాజ్ కుమార్తె వివాహం ఉండటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఓయూ ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియాని జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరేందర్, ఎస్సి ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బోయా కుమార్, ప్రధాన కార్యదర్శి అక్బర్ బేగ్, అబ్దుల్ బేగ్, యూసఫ్ పాషా, మహాత్స్, తో పాటుగా పలువురు ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

# మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యత

- భరోసా పై జిల్లాలో అవగాహన కల్పించాలి
- భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** మహిళల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి భరోసా కేంద్రం ద్వారా న్యాయం జరగాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా ల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలో సువెన్ ఫార్మా కంపెనీ ప్రక్కన పోలీసు శాఖ, సువెన్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బరోసా సెంటర్ల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ, భాగస్వామ్యం ఐన సువెన్ ఫార్మా ను మంత్రి అభినందించారు. మహిళల, బాలలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వేణా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ పద్మ సిబ్బంది పాల్గొన్నారు.



# హుండీ పంపిణీ

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్లో గల నవనాథ సిద్దుల గుట్ట ఆలయానికి ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ప్రోత్సాహంతో విజయ్ ఇండస్ట్రీస్, శ్రీ రక్ష ఓం సేపు లాకర్స్ తరపున శనివారం ఆలయ కమిటీ వారికి హుండీ, లాకర్ ను అందించారు. ఉండి అందజేసిన ప్రవీణ్ కు అభినందనలు తెలిపి స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.




# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- మార్చి 14న జరుగు ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయండి
- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు పిలుపు.

**గార్ల, విశాలభారతి:** గత ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని డబ్ల్యూటీవో నుండి భారత వైదొలగాలని డిమాండ్ చేస్తూ ఈనెల మార్చి 14న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రదర్శన ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని రైతులు అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 14 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ చిన్న కిష్టాపురం పెద్ద కిష్టాపురం అంజనాపురం. తదితర గ్రామాలలో గ్రూప్ గ్రూప్ మీటింగులు సదస్సులు నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమాలలో ఉద్దేశించి జీ సక్రు ప్రసంగిస్తూ రైతాంగ ఉద్యమాల ద్వారా కొన్ని హక్కులు సాధించుకున్న కేంద్ర ప్రభుత్వం ఈనాటికి అమలుపరచకపోవడం విచారకరమని తక్షణం ఇప్పటికైనా రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేనియెడల రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నేతకాని ధర్మయ్య, కాంతి, రామచంద్, రాములు, సోమయ్య, రాందాస్, కిషన్, బద్రు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ తన కుటుంబానికి ఒక అభయహస్తం

**పినపాక, విశాలభారతి** : మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం నుండి 500 మీటర్ల నారీ శక్తి రన్ కార్యక్రమాన్ని శని వారం మండల సమాఖ్య ఏపిఎం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడమ్మా నువ్వు లేనిది ఏమిటమ్మా నువ్వు చెయ్యగలగలేనిది అన్న రీతిలో మహిళా శక్తి ఎదుగుతుందని ప్రతి రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపుని సాధించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించుకుంటూ తమ ప్రయాణాన్ని ఉత్తమ మార్గంలో కొనసాగించుకుంటూ వెళ్తున్నారని అటువంటి మహిళా శక్తిని గుర్తించి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం, దీనిలో భాగంగా నారి శక్తి రన్ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని అన్నారు . ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది ఏదైనా ఉందంటే అది మహిళ మాత్రమే. సమాజంలో సృష్టికి మూలం మహిళ అని ,ఒక మహిళ అక్క, చెల్లి, తల్లి, భార్య వంటి పాత్రలు పోషించగల శక్తి ఒక మహిళకే సాధ్యమని సమాజంలో అన్ని రకాల పాత్రలు పోషించడం లో మహిళది చాలా గౌరవపదమైన పాత్ర అని సృష్టిలో మహిళా పాత్రకి మించింది ఏ శక్తి కూడా లేదు దానిని పురస్కరించుకొని మార్చి ఏడవ తారీకు మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అన్నారు.



# ఇష్టపడి చదవాలి

- ఘనంగా నాగార్జున ఉన్నత పాఠశాల వీడ్కోలు సంబరాలు

**నూతనకల్, విశాలభారతి:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నాగార్జున ఉన్నత పాఠశాల పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు లకు , తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. నైపుణ్యం ఎవరి సొంతం కాదని దానికి పేదరికం అసలే అడ్డు కాదని అన్నారు అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రముఖ శాస్త్రవేత్తగాను దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతిగా పదవులను సాధించాడని అతని జీవితాన్ని నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొవాలని కోరారు. కష్టపడి చదివి పదవ తరగతిలో వార్షిక బోర్డు పరీక్షలు లో 10 జీపీఎ సాధించిన ప్రతి విద్యార్థికి పదివేల రూపాలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయ లక్ష్మి ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి బిక్కి రామన్న ,రాజేశ్వరి, యశ్వంత్, వీరన్న, మతిన్, తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎంపీపీ

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని KYT ప్రీమియర్ లీగ్ మ్యాచ్ కైతపురం ఎల్లగిరి తుప్రాన్ పేట్ MPTC పరిది క్రికెట్ టర్నమెంట్ ను ఎంపీపీ ప్రారంభించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ప్రథమ బహుమతి దాతగా తాడూరి వెంకట్ రెడ్డి 60.000ద్వితీయ బహుమతి రిక్కల భాస్కర్ రెడ్డి 30.000 మరియు షీల్డ్ దాత సంగం గ్రూప్ ఆఫ్ హోటల్స్ MD చంద్రశేఖర్ రెడ్డి ఇవ్వడం జరిగింది. తాడూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరికంగా మరియు మానసికంగా దోహదపడతాయని దీనివల్ల గ్రామాల మధ్య స్నేహభావం ఏర్పడతాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి సర్పంచ్ రిక్కల ఇంద్రా సత్తిరెడ్డి, కైతపురం సర్పంచ్ గుడ్డేటి యాదగిరి పాల్గొన్నారు.



# విజయసంకల్ప మహా సమ్మేళనం సమావేశం

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో 'విజయసంకల్ప మహాసమ్మేళనం'సన్నాహక సమావేశాన్ని బీజేపి దేవరుప్పుల శాఖ అధ్యక్షుడు కాసాని సత్తయ్య సభాధ్యక్షతన నిర్వహించగా బీజేపీ SC మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జోనల్ ఇంచార్జ్ అలిసేరి రవిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈనెల 12న భారత హోం మంత్రి అమిత్ షా పాల్గొంటున్న విజయ సంకల్ప మహా సమ్మేళనంలో బీజేపీ రాష్ట్ర పదాధికారులు,జిల్లా పదాధికారులు,మండల పదాధికారులు,శక్తి కేంద్రం ఇంచార్జీలు, మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర,జిల్లా, మండల,శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల భాద్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు తిరుపతి నాయక్,నరసింహ చారి,అజయ్,అశోక్, శ్రీనివాస్, అవినాష్, భాస్కర్, దేవేందర్, కళ్యాణ్, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థికసాయం అందజేత

- బయ్యార ప్రజల సహకారం ఎప్పటికీ మర్చిపోలేను
- మాకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

**బయ్యారం, విశాలభారతి:** ఎస్సీ కాలనీకి చెందిన పోతురాజు మనీషా గత కొంతకాలంగా నరాల బలహీనత వ్యాధి తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి కూలి చేసి బ్రతికే ఆ కుటుంబానికి మనిషా కు సరైన వైద్యం అందించే స్తోమత లేక వారి పరిస్థితి వర్ణణాతీతంగా మారింది. అని బయ్యారం మిత్రబృందం ఆధ్వర్యంలో మెసేజ్ పెట్టిన వెంటనే ఎంతోమంది బయ్యారం మండల ప్రజలు, పెద్దలు, దాతలు, మానవతవాదులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారస్తులు, మానవతదృక్పథంతో స్పందించి పోతురాజు మనిషా నాగరాజు కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. చికిత్స పొందుతున్న పోతురాజు మనీషా" ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని బయ్యారం మండల ప్రజలు అందించినటువంటి ఆర్థిక సహాయాన్ని" ఈరోజు నిమ్స్ హాస్పిటల్లో వారి భర్త నాగరాజు కు 50,000 రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తుడుం వీరభద్రం, గంట శ్రీనివాస్, హెచ్చు రమేష్, సోమవరపు రవి, జినక లక్ష్మీనారాయణ,పోతురాజు రాజశేఖర్, బయ్యారం మిత్ర బృందం సభ్యులు కొమిరె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, విశాలభారతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాదీవెన భారీ బహిరంగ సభ ఈనెల 11వ తేదీన మణుగూరులో నిర్వహిస్తున్నామని ఈ సభను విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం హనుమాన్ పంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన పినపాక నియోజకవర్గం మణుగూరు మండలనికి ప్రజా దీవెన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,రెవిన్యూ శాఖ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు విచ్చేస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాదీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రాహ్మయ్య , ఏడు మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**దేవరుప్పుల, విశాలభారతి:** పెద్ద మడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్,తదితర పార్టీలకు చెందిన పలువురు నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కర్ ల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని తెలిపారు. పార్టీలో చేరిన వారు కొత్త,పాత అని తేడా లేకుండా అందరికీ తగిన గౌరవం ఉంటుందని, రాబోయే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై ప్రతీ ఒక్క కార్యకర్త పాటుపడాలని ఝాన్సిరెడ్డి కోరారు. పార్టీలో చేరిన వారు మాజీ వైసిపి మండల అధ్యక్షుడు గొడిగాల చిన్న సోమయ్య,మాజీ ఎంపిటిసి ఆకునూరి చిన్న ఎల్లయ్య, వార్డు సభ్యుడు గొడిశాల వెంకన్న,జోగు యాదగిరి తదితరులు ఉన్నారు.



# వైభవంగా విశ్వేశ్వర స్వామి కల్యాణం

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ పార్క్ లో మహాశివరాత్రి 50వ వార్షిక వేడుకల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణ కాశి విశ్వేశ్వర స్వామి వారి కల్యాణం ఘనంగ ఉత్సవ నిర్వాహకులు వుప్పల కృష్ణకుసుమ, అశోక్ కుమార్పద్మ దంపతులు నిర్వహించారు. సాయంత్రం శోభా యాత్ర నిర్వహించి అనంతరం ఎదురుకోళ్లు కార్యక్రమం నిర్వహించి అటు తర్వాత కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో పుర చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం దంపతులు, దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దంపతులు, సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ దంపతులు, గుర్రం వెంకటేష్ దంపతులు, శ్రీమతిపోలోజు శ్రీలత శ్రీనివాస్, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్సవ కమిటీ సభ్యులు ఎన్నిక

- ఎన్నికైన ఇనుముల నాగరాజు, భూక్య బుజ్జి

**దేవరుప్పుల, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే బ్రహ్మోత్సవాల నూతన ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఆ కమిటీకి సభ్యులుగా దేవరుప్పుల మండలంలోని చౌడూర్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు ను, మండల కేంద్రంలోని బోడబండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూక్య బుజ్జి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

- ఎమ్మెల్యేకు వినతి
- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్

**భద్రాచలం,విశాలభారతి:** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు కి ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించగలరని వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లాడి పౌల్ రాజు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఏఎంసీ కాలనీలో ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవిస్తున్నారని, రెక్కాడితే గాని డొక్కాడని దుర్భర జీవితం కడుపుతున్న పేద ప్రజలకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకుంటదని ఆశపడ్డ నిరుపేదలకు నిరాశ మిగిల్చిందని, ప్రస్తుత ప్రభుత్వం పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం తమరి ద్వారా వస్తుందని నమ్మకంతో విన్నవించడం జరుగుతుందని అన్నారు. పేదల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఏఎంసి కాలనీలో 20 ఇండ్లుగా అద్దె ఇళ్లల్లో నివసిస్తున్న ఎస్సీ ,బీసీ మైనార్టీ కులాల పేదలకు అండగా ఉండి ఆదుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగమణి, బర్ల భవాని, మొరంపల్లి అనూష, వాల్లారపు జయమ్మ, సందా మేరీ, మొరంపల్లి పుల్లమ్మ, దరిసిన చర్ల పద్మ, రాచమల్ల కుమారి, మోతుకూరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరాం

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

**తొర్రూరు, విశాలభారతి:** పార్టీ మారడంపై విమర్శించే అర్హత ఎవరికి లేదని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తో కలిసి రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న క్రమంలో పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరామని, పట్టణంలో 60 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలవడంతో పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం వల్ల గత ప్రభుత్వంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చడానికే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు అనేక అభివృద్ధి పనులపై హామీలు ఇవ్వడం జరిగిందని ,ఆ హామీలు పూర్తి చేయడానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దొంగరి శంకర్, బచ్చలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎస్సైని శాశ్వతంగా విధుల నుండి తొలగించాల

**తొర్రూరు, విశాలభారతి:** సర్వమతాలకు నిలయం లాంటి భారతదేశంలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు మతాల పట్ల విద్వేషాలు సృష్టించే వ్యక్తులపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అమీర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాలో గల మసీదులో నమాజ్ చదువుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపై నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులను ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాకి సంబంధించిన ఒక ఎస్ఐ తాను ఎస్ఐ అని మర్చిపోయి మదమెక్కి తన కాలుతో నమాజ్ చదువుతున్న వారిని తన్నడం సభ్య సమాజం తల దించుకునేలా చేయడం సిగ్గుచేటు అని పేర్కొంటూ భారతదేశం సర్వమతాలకు నిలయమంటూ ఒక మతాన్ని మరొక మతం వారు గౌరవించుకోవడం భారతదేశ సంప్రదాయమన్నారు.



భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో ఇలాంటి మూర్ఖుల వల్ల దేశంలో మతాల మధ్య కులాల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశం ఉంటుందని కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతన్ని విధుల (సర్వీస్) నుండి శాశ్వతంగాతొలగించాలనిఢిల్లీ ప్రభుత్వాన్ని కోరారు.



## విజయసంకల్ప మహాసమ్మేళనం

# విజయవంతం చేయాలి

**తొర్రూరు విశాలభారతి:** అమిత్ షా పాల్గొని విజయ సంకల్ప మహాసమ్మేళ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం' సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యం తో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం'ఏర్పాటు చేయడం జరిగింది అని , కేంద్ర హోంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా గారు ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు, రాష్ట్ర, జిల్లా, మండల, పదాధికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు అలిసేరి రవి బాబు,రచ్చ కుమార్, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- వైభవంగా పార్వతీ సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి కళ్యాణం
- భారీగా హాజరైన భక్తులు



**సూర్యాపేట, విశాలభారతి:** ఎండ్లపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా లింగాయత్ లింగ బలిజ పూజారుల ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దేవాలయం లో రుద్రాభిషేకాలతో పాటు, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం నంది వాహనంపై పార్వతి పరమేశ్వరుల సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం గ్రామంలోని శివ స్వాములు గ్రామ పెద్దల సమక్షంలో అగ్నిగుండాల మహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం లింగాయత్ లింగ బలిజల,ఈర ముష్టి వారి ఆధ్వర్యంలో గెలుపు కార్యక్రమం, ప్రభలు, నెలవారం కార్యక్రమం చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు శ్రీ కంఠమహేశ్వర స్వామి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎండ్లపల్లి మాజీ సర్పంచ్ దండి సుగుణమ్మ, సూర్యాపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, ఎంపీటీసీ కుంట్ల సరిత అనంత రెడ్డి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు సేమియా కిట్లు పంపిణీ

**మిర్యాలగూడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మదాస్ భరత్ చంద్ర సేవలు యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నాయని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మంగళవారం ( మార్చి 12) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో 12 ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లు పంపిణీ చేసేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మదాస్ భరత్ చంద్ర ఆర్థిక సహకారంతో అందజేసిన కిట్లను హమీద్ షేక్ పంపిణీ చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదర సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని ఆకాంక్షించారు. సేవా నిరతితో,సహృద్భావంతో



పలు ముస్లిం కుటుంబాలకు తన వంతుగా సాయం అందించేందుకు ముందుకు వచ్చిన మదాస్ భరత్ చంద్ర ఆలోచనా సరళి ప్రశస్తమైందని అన్నారు. మదాస్ భరత్ చంద్ర సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచారని హమీద్ షేక్ ప్రశంసించారు. యువత సమాజసేవలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్, జానీపాషా, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష సామాగ్రి పంపిణీ

**మరిపెడ, విశాలభారతి:** చిల్లంచర్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (యుఎస్ఏ) వారి సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మిగతా విద్యార్తులకు విద్యా సామాగ్రి బహుకరించారు .ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద జయ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహకారం అందించడము తమ లక్ష్యం అన్నారు. సామాజిక కార్యకర్త, స్ఫూర్తి సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే భవిష్యత్తు లో మీరు ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే అశోక్, శ్రీనివాస్, సంతోష్, శ్రీకాంత్ ప్రశాంత వాణి , మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**సూర్యాపేట, విశాలభారతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పిల్లలమర్రిలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. శనివారం తెల్లవరుజామున మహాదేవ నామేశ్వరాలయం నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఎరకేశ్వరాలయం వరకు మహిళల కోలాటం డీజే చప్పుళ్లతో యువకుల నృత్యాల నడుమ ఉత్సహంగా తీసుకువచ్చారు. మధ్యలో సంప్రదాయ బద్ధంగా ఎదుర్కొలు నిర్వహించారు. అర్చకులు పులి హరి ప్రసాద్ శర్మ, మునగలేటి సంతోష్ శర్మ లు శాస్త్రోక్తంగా చేశారు. లోక కల్యాణం కోసం ప్రతి ఏటా కల్యాణ ఘట్టాలను భక్తులకు వివరించారు. అనంతరం స్వామి వార్లను గ్రామ పురవీదుల్లో ఊరేగించారు. పట్టణానికి సమీపంలో చారిత్రక శివాలయంలో జాగరణ చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, డైరెక్టర్ లు , భక్తులు పాల్గొన్నారు.



# శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొన్న దైద

**నకిరేకల్, విశాలభారతి:** కేతపల్లి మండలం భీమవరం గ్రామంలో శివపార్వతుల కళ్యాణం మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రవీందర్ స్వాగతం పలికారు. భక్తులనుద్దేశించి దైద మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# సురేష్ షెట్కర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**నారాయణఖేడ్, విశాలా భారతి:** కంగ్టి మండలంలోని దేగుల్ వాడి గ్రామంలో మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన, చేయబోతున్న 6 గ్యారంటీల పథకాలను వివరిస్తూ.. రాబోతున్న ఎలక్షన్స్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కర్ ను చేయి గుర్తు కి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి కోరారు.



# కామ్రేడ్ రవన్నకు విప్లవ జోహార్లు

**కోదాడ, విశాలభారతి:** స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహరావు లు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అజ్ఞాత దళ నేత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తన నిండు జీవితాన్ని పీడిత ప్రజల కోసం అంకితం చేశాడని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నక్సల్ బరీ మార్గాన నడకనేర్చిన వ్యక్తి, దోపిడీ వర్గాన్ని కులదొయటకు ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో పయనించిన పోరాటశక్తి అన్నారు. అణగారిన వర్గ ప్రజలకు అండగా దీర్ఘకాలిక సాయుధ పోరాట జెండాగా నిలిచాడని కొనియాడారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా నమ్ముకున్న మార్గాన తుది దాక కొనసాగిన ఆదర్శ కమ్యూనిస్టు అని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాసిస్తూ విధానాలు ప్రమాదకరంగా తయారవుతున్న ప్రస్తుత తరుణంలో కామ్రేడ్ రవన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, కామల్ల అనంత రామయ్య, మద్దెల ప్రతాప్, కళ్యాణి, మైసయ్య, సైదులు, ఖాసిం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రవన్న ఆశయ సాధనకై పోరాడుదాం

- ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజుమధు

**నూతనకల్, విశాలభారతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఎనిమిదో వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు . ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలను పునికి పుచ్చుకొని విప్లవ కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించాడని కొనియాడారు. రవన్న గతి తార్కిక భౌతిక వాదాన్ని, అలానే సమకాలిన జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేస్తూ, నిరంతరం తను చదవడమే కాకుండా నాయకులను, కార్యకర్తలను చదివిస్తూ విజ్ఞానవంతులు చేయడంలో కృషి చేసేవాడని అన్నారు. కమిటీల ప్రాముఖ్యత, నిర్మాణ పద్ధతులు, కేంద్రీకృత నిర్మాణ సూత్రాలకు ప్రాధాన్యతనియడం, అత్యంత క్రమశిక్షణతో ఉండటం ఆయన జీవితమంతా పాటించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మున్న నాగరాజు, ఉప్పుల సందీప్,ఉప్పుల చింటూ, ఏర్పుల భారత్, కుసు నాగరాజు, బోలగని లింగయ్య, బండి నికీల్, సాయి,మహేష్, నజీర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**మునగాల, విశాలభారతి:** మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సుందరయ్య స్మారక భవనం నందు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన నీరు లేక పోవడంతో నాగార్జున సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి కాలవలో నీళ్లు విడుదల చేయకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయి అని అన్నారు. ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ 20,000 లు నష్టపరిహారం ఇచ్చి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, స్టాలిన్ రెడ్డి, జ్యోతి, వెంకటాద్రి, బొల్లా కృష్ణారెడ్డి, మంగయ్య, రామకృష్ణారెడ్డి, అనంతు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌పై మూడు దశల్లో పనులు చేపట్టాం

**కరీంనగర్, విశాల భారతి:**కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి అమిత్ షా, నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌ను ప్రారంభించి, న్యూఢిల్లీలో 'నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ 2023 ఎ రిపోర్ట్'ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ, సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీతో పాటు పలువురు ప్రముఖులు హాజరైయ్యారు. అమిత్ షా తన ప్రసంగంలో, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా సహకార డేటాబేస్ ప్రారంభోత్సవం జరుగుతున్నందున, సహకార రంగం, దాని విస్తరణ, బలోపేతం కోసం చాలా ముఖ్యమైన కార్యక్రమంగా గుర్తించబడింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని సహకార మంత్రిత్వ శాఖను స్థాపించి దానిని కార్యరూపం దాల్చారని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) కంప్యూటరైజ్ అయ్యాయని, అన్ని రాష్ట్రాలు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ఉమ్మడి చట్టాలను ఆమోదించాయని ఆయన పేర్కొన్నారు. 2027నాటికి దేశంలోని ప్రతి గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌పై మూడు దశల్లో పనులు చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు.

# దేశ ఉజ్వల భవిష్యత్తుకి నిర్దేశకులు విద్యార్థులు

- మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాలిగ్రఫీ పోటీలు
- విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు హమీద్ షేక్ కృషి



**మిర్యాలగూడ, విశాలభారతి:** విద్యార్థులు నవ సమాజ నిర్మాతలని బీఆర్ఎస్ సీనియర్ నేత, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పట్టణ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాల్లిగ్రఫీ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో కె.ఐశ్వర్య (ఆదిత్య హై స్కూల్), ద్వితీయ స్థానంలో నిహారిక శర్మ (లిటిల్ ఫ్లవర్ హై స్కూల్), తృతీయ స్థానంలో ఎస్.కే. ఫైజా (ఎస్.ఆర్. డీజీ స్కూల్), కన్సోలేశన్ బహుమతికి సీ హెచ్ నాగుల మీరా (నేతాజీ మెమోరియల్ హై స్కూల్ ), చిత్రలేఖనంలో పోటీలో కే.హెమాంజలి ( మిర్యాలగూడ హై స్కూల్), క్యాలీగ్రఫీ టెస్ట్ లో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కు చెందిన నాలుగో తరగతి విద్యార్థిని షేక్. ఫైజా అమాన్ ప్రథమ స్థానంలో నిలిచారు.శనివారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహద పడతాయని అన్నారు.లేఖనా నైపుణ్యాలను పదును పెట్టేందుకు వ్యాసరచన పోటీలు, చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు చిత్రలేఖనం పోటీలు ఉపయుక్తం అవుతాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని, పలు రంగాల్లో చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేష్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఇల్లు దగ్ధం

**పాలకీడు, విశాలభారతి:** పాల కీడు మండలం మీగడం పాడు తండా లో ఓ పేద రైతు ఇల్లు దగ్ధం అయ్యింది. భూక్యా బాబు అనే పేద రైతు కుటుంబం శివ రాత్రి జాతర లో ఉండగా అకస్మాత్తుగా మంటలు లేచి ఇల్లు కాలి పోయి ఇంట్లో ఉన్న వస్తువులు,పొలం పాసు బుక్‌లు ,దుస్తులు ఖాళీ బుడిదయ్యాయి. యం.పి .పి గోపాల్ నాయక్ జరిగిన ప్రమాదం ను తెలుసుకొని హుటాహుటిన బాధితుడు ఇంటి కి వెళ్లి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నాడు. తన వంతు సహాయంగా 10 వేలు అందజేయడం తో పాటు గ్రామం లో పలువురు సహాయం తో మొత్తం గా 50 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని,ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తా అని మాట ఇచ్చారు.



# నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది

- ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి

**వనపర్తి, విశాల భారతి:**నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తే ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ వనపర్తి జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన ఎం. శోభారాణి, స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ ఘనపూర్ కు చెందిన ఉపాధ్యాయురాలను శాలువతో సన్మానించి, మెమెంట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి నిబద్ధతతో ఉండాలని వృత్తిపట్ల ఫ్యాషన్ కలిగి ఉండాలని అన్నారు. సొంత ఖర్చులతో గణిత ల్యాబ్ ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు శోభారాణి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్,రాష్ట్ర బాధ్యులు కరుణాకర్ గౌడ్, వర ప్రసాద్ గౌడ్ వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే డిఏ విడుదల చేయాలి

- ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస రాథోడ్

**పటాన్ చెరు(సంగారెడ్డి), విశాలభారతి:**ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే డిఏ విడుదల చేయాలని ఎస్టీయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఎస్టీయు భవన్ లో వారు మాట్లాడారు. జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మూడు డిఏ లతో పాటు 2024 జనవరి డిఏను కలిపి నాలుగు వాయిదాల డీఏలను వెంటనే ప్రకటించి ఆర్థిక మనో ధైర్యాన్ని కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకపోవడమే కాకుండ ఉద్యోగ ఉపాధ్యాయులను అవమానపరుస్తూ సమాజంలో చులకన అయ్యే విధంగా వ్యవహరించిందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా కృంగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు రావలసిన పెండింగ్ డిఎలు మంజూరు అవుతాయని, రావలసిన అన్ని రకాల బకాయిలు విడుదల అవుతాయని ఆశతో ఉన్నారని, ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కంటే ముందే డిఏలు మంజూరు చేయాలని కోరారు. బదిలీలుపదోన్నతులు, 317 జీవో బాధితులకు న్యాయం చేయడం, పిఆర్సి రిపోర్టు తొందరగా తెప్పించి అమలుపరచడం, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పాఠ్యపుస్తకాలు అందించడం, యూనిఫామ్ అందించి విద్యారంగాన్ని మలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బషీర్ సూచించిన పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్లోనూ, స్కూల్ ఎడ్యుకేషన్ లోను 25% ఫీజుతో దాదాపు 20 మంది విద్యార్థులకు విద్యానందిస్తున్న షహీన్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ పార్కిన్ ను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హఫీజ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బషీర్, జిల్లా నాయకులు జాఫర్ పాల్గొన్నారు.



# వెంకట ఖాజా దర్గాను దర్శించుకున్న మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, విశాల భారతి:**వట్పల్లి లోని వెంకట ఖాజా దర్గా ఉత్సవాల్లో జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ పాల్గొని దర్శించుకున్నారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్ రెడ్డిని ప్రకటించడం హర్షదాయకం

- ఆసిఫ్ అలీ



**కల్వకుర్తి, విశాల భారతి:**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా మన్నే జీవన్ రెడ్డి పేరును ప్రకటించడం హర్షదాయకమని రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి తనతో ఉన్న అనుబంధం మరువలేనిదని అన్నారు. మన్నే జీవన్ రెడ్డి చాలా ప్రతిభావంతుడని, ఎల్లప్పుడు ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చించే వారని గుర్తు చేశారు. ఈ నెల 28న జరిగే ఎన్నికలలో మన్నే జీవన్ రెడ్డి తప్పకుండా భారీ మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరి మద్దతు ఉంటుందని అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజా పాలన ప్రారంభమైందని, రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. కచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా మా కార్యకర్తల అండతో భారి మెజార్టిలతో అత్యధిక స్థానాలు గెలిచి ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే ధ్యేయంగా కృషి చేస్తామని అసిఫ్ ఆలీ తెలిపారు.



# నవభారత్ సీడ్స్ వల్ల అధిక దిగుబడులు

- సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్

**కల్వకుర్తి, విశాల భారతి:**నవభారత్ సీడ్స్ ద్వారా రైతులు అధిక దిగుబడులు పొంది మంచి లాభాలు పొందుతున్నారని ఆ కంపెనీ సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలం కుర్మిద్దలో ఆంజనేయులు అనే రైతు 3 ఎకరాల పోలంలో నవభారత్ సీడ్స్ కంపెనీ ఆముదలు కోయినూరు 66 అనే విత్తన రకం సాగు చేశారని, ఆముదం లోనూ వచ్చే దిగుబడుల గూర్చి సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్ జీడిపల్లి, జీడిపల్లి తండా, మార్చాల, మాదారం గ్రామాల చుట్టుపక్కల రైతులకు తగు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ నవభారత్ సీడ్స్ కంపెనీ కోయినూరు 66 ఆముదం విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందడమే కాకుండా కీటక నాషణాల నుండి తట్టుకొని చాలా మంచి దిగుబడులను ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి దంపతులు

**పటాన్ చెరు,విశాలభారతి:**మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో వీరశైవ ఆగమ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ్ ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, కౌన్సిలర్లు కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దాస్ యాదవ్, కాలప్ప, శేఖర్, చౌటకూరి మహిపాల్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, మకాం మల్లేష్ , భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ మాజీ చైర్మన్ తులసి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఈఓ శశిధర్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ లోని అతి పురాతనమైన, ప్రాచీనమైన కాశీనాథ్ మందిరంలో శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం చూడడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గురురాజ్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ హనుమాన్లు, ప్రభురాజ్, సాయి సంగమేశ్వర్, పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, విశాల భారతి:**జహీరాబాద్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్.. సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు నరేందర్ రెడ్డి, వంశీ చంద్ రెడ్డి, నగేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట మండలంలోని ఉమ్మెడ ఉమామహేశ్వర ఆలయం వెనుక గోదావరి నదిలో స్నానం చేయడానికి దిగి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం లోకేశ్వర్ మండలంలోని వట్టోలి గ్రామానికి మేస్త్రి పని చేయడానికి వచ్చిన యువకుడు మేస్త్రి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శివరాత్రి సందర్భంగా మొక్కులు తీర్చుకోవడానికి ఉమామహేశ్వర ఆలయం వద్దకు తన స్నేహితులతో వచ్చాడు. స్నానం చేయడానికి దిగి మృతి చెందాడు. మృతదేహాన్ని గజ ఈత గల్లా సహాయంతో వెలికి తీశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**భద్రతా వైఫల్యం..**

ట్రాఫిక్ ను నియంత్రించడానికి చూపించినంత శ్రద్ధ విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి వచ్చిన భక్తులు స్నానం చేయడానికి దిగిన సందర్భంలో సూచనలు ఇవ్వకుండా రోడ్డుపైనే వెహికిలను కంట్రోల్ చేయడానికి పరిమితమయ్యారని విమర్శలు ఉన్నాయి.



# ప్రత్యేక పూజలు చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి:**శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గోదావరి పరివాహక ప్రాంతంలో గల ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భగవద్గీత గ్రంథాన్ని కొనుగోలు చేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యేకు ఉమామహేశ్వర చిత్రపటాన్ని అందించారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు భూతం సాయి రెడ్డి, దయానంద్, ఉమ్మెడ మాజీ ఉపసర్పంచ్ గుడ్డోల్ల సాయి రెడ్డి, లింగారెడ్డి, కళ్లెం సంతోష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

**జూలూరి రమేష్ బాబు**

**కల్వకుర్తి, విశాల భారతి:**సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని దీంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నాగర్కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరు రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగానికి శనివారం జూలూరు రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాగం నిర్వహించే నిర్వాహకులతో పాటు కల్వకుర్తి పట్టణానికి చెందిన ముగ్గురు బ్రాహ్మణులను రమేష్ బాబు, యాగ నిర్వాహకులు సోమిషెట్టి నాగరాజులు శాలువాతో సత్కరించారు. వేద పండితులు మహాలక్ష్మి యాగం నిర్వహించారు. ఆదివారం 108 హోమగుండాలలో హోమం 4 గంటల పాటు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ యాగఫలం అందరికీ దక్కాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి ప్రకాష్, అప్పాయి పల్లి శ్రీనివాస్, గంధం ప్రసాద్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్, కృష్ణయ్య , వీరేశ్, యాగ నిర్వాహకులు అశోక్, రాఘవేందర్, రవి, రామ్ మోహన్, వెంకటేష్ పాల్గొన్నారు.



# నేటి నుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**వనపర్తి, విశాల భారతి:**దశాబ్ద కాలంగా వనపర్తిలో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి 47వ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. జిల్లా కేంద్రంలో వల్లబ్ నగర్ కాలనీలో 1977 సంవత్సరంలో త్రిదండి పెద్ద శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి విగ్రహ ప్రతిష్టించిన నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రఘునాథచార్యులు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నేటి నుంచి శుక్రవారం వరకు నిర్వహించే విశేష హోమ కార్యక్రమాలు సుప్రబాత సేవ, కాలారాధన, నివేదన, గోష్ఠి, యాగశాలలో ద్వారత్వరణ ధ్వజ కుంభహారాధన, మూల మంత్ర హవనం, విశేష హోమాలు, పంచ వృధా పరివార ప్రాయశ్చిత్త హోమాలు, నిత్య పూర్ణాహుతి, విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం, ధ్వజ కుంభారాధన, వంటి పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రంగానాథచార్యులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, కార్యనిర్వాహణాధికారి ఆంజనేయులు, నరేందర్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు

**స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు**

**కల్వకుర్తి, విశాల భారతి:**నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పైచేయి సాదిస్తూ అగ్రగామిగా నిలుస్తున్నారని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. స్వామివివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలకు నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. శివ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రంగాల్లో మహిళలదే పై చేయి ఉందని తెలిపారు. అనంతరం ఫిట్నెస్ రన్నింగ్ లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు, మై భారత్ బ్యాడ్జిలు అందజేశారు. కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు చింటూ, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు సింధూ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఒంటరి పోరే

- 17 చోట్లా ఎవరితోనూ పొత్తు ఉండదు
- పెండింగ్ సీట్లపై ఎన్నికల కమిటీతో చర్చిస్తా
- పార్టీలో చేరికలు నిరంతర ప్రక్రియ
- రాష్ట్రంలో మెజార్టీ సీట్లు సాధించాలనేదే తమ లక్ష్యం
- కన్హా శాంతివనంలో ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవం
- ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామని, పెండింగ్ లో ఉన్న 8 సీట్ల విషయంలో పార్టీ ఎన్నికల కమిటీతో చర్చించనున్నట్టు చెప్పారు. ఢిల్లీ వెళ్లి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో , ఇతర నేతలతో సమావేశమవుతానని చెప్పారు. శనివారం హోటల్ తాజ్ కృష్ణలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీలో చేరికలు నిరంతర ప్రక్రియ అని అవి కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. చాలా మంది ఇతర పార్టీల నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. సిట్టింగ్ స్థానాలతో పాటు ఈ సారి తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించాలనేదే తమ లక్ష్యమన్నారు.

**ఈ నెల 14 నుంచి కన్హా శాంతివనంలో ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవం**

ఈ నెల 14 నుంచి 17వ వరకు రంగారెడ్డి జిల్లాలోని కన్హా శాంతివనంలో కేంద్ర పర్యాటక శాఖ, హార్ట్ ఫుల్ నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న "గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవ్ 2024" పురస్కరించుకుని కేంద్రమంత్రి మాట్లాడారు. ఈ నెల 15న జరిగే ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవంకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యి, ఆమె చేతుల మీదుగా ఉత్సవాన్ని ప్రారంభిస్తారని కిషన్రెడ్డి తెలిపారు. మరుసటి రోజు 16న జరగనున్న కార్యక్రమానికి, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే, ముగింపు రోజు 17న ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సమాలోచనలు జరుగుతాయని వెల్లడించారు.

# పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా తీర్పు భిన్నంగా ఉండబోతుంది

- ఎం.ఎల్.సి ఎన్నికలో మనదే విజయం
- కాంగ్రెస్ పార్టీవి ఆరు గ్యారెంటీలు కావు 420 హామీలు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, విశాల భారతి :**రానున్న పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా తీర్పు భిన్నంగా ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం మండల అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కె.సి.ఆర్ తెచ్చిన తెలంగాణ లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలు రైతు ఋణ మాఫీ,రైతు బంధు,ధాన్యం కొనుగోలు బోనస్ 500ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తిసిందని ఆయన హితువు పలికారు. సాగునీరు కె .సి. ఆర్ పొదుపుగా వాడి రైతులకు ఏప్రిల్ వరకు అందించామని నేడు కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజున కెనాల్స్ ఎండిపోయి రైతులను ఇబ్బందులు పెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. కష్టకాలములో తనతో కలసి ఉన్నవాళ్లకు అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత మొదలైంది అని ఈ రెండు నెలలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో మాణిక్యం,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పి. రమేశ్ గౌడ్ సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్ నగర్ కాలనీకి చెందిన ఎన్. శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 50 వేల రూపాయల ఎల్ఓసి నీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ అందచేశారు.



# సిఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**శంకర్‌పల్లి, విశాలభారతి:** శంకర్‌పల్లి నూతన సిఐగా నియమితులైన మహమ్మద్ హబీబుల్లాఖాన్ ను శనివారం మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో సిఐను మర్యాదపూర్వకంగా కలిసి, బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎజాస్, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శేరి అనంతరెడ్డి, నాయకులు ప్రశాంత్, మల్లికార్జున్, మధు, కృష్ణారెడ్డి, నర్సింలు ఉన్నారు.



# విద్యార్థినులకు పరుగు పందెం

**వనపర్తి, విశాల భారతి:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూనే వస్తున్నారు. వారికి అవకాశాలు కల్పిస్తే ఏ రంగంలో అయినా అగ్రగామిగా నిలుస్తారని డీఎస్ఓ సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం నెహ్రూ యువ కేంద్రం, నిస్వార్ధ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర క్రీడా ప్రాంగణంలో 500 మీటర్స్ పరుగు పందెం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్ఓ సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించాలని, వారిలో ఉన్న నైపుణ్యత ప్రోత్సహిస్తే ప్రపంచ దేశాలతో పోటీ పడతారని అన్నారు. నిర్వహించిన పరుగుపందెంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వెంకట్ ప్రసాద్, లెక్చరర్ పి .శ్రీనివాస్, మురళి ,కృష్ణ, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్, సంస్థ సభ్యులు వంశీ, అభినయ్, కార్తీక్, హర్ష, శరత్,కళ్యాణ్, మహేష్ పలువురు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గా డాక్టర్ మురళీధర్

**వనపర్తి, విశాల భారతి:** రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గా డాక్టర్ మురళీధర్ ను ఎంపిక చేశారు. శనివారం రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసే సమావేశంలో రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పాల్గొని, డాక్టర్ మురళీధర్ ను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. డాక్టర్ మురళీధర్ గతంలో ఎన్నో సేవ కార్యక్రమాలను నిర్వహించారు. రెక్క సంస్థ సభ్యునిగా చేరి ఎందరికో ప్రాణ దాతగా నిలిచారు. వైద్య వృత్తిలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన ప్రజల్లో నెలకొన్న మూఢవిశ్వాసాల పై అనేక కార్యక్రమాలు నిర్వహించి జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రజలను చైతన్యం చేసేందుకు కృషి చేశారు. ఇలా అనేక సేవా కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషిస్తున్న డాక్టర్ మురళీధర్ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గా ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చైర్మన్



ఎన్నిక కావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల్లో పని చేస్తున్న నాయకులు అభినందనలు తెలిపారు.



# ఆదివారం గురుకుల సైనిక్ స్కూల్ లో అడ్మిషన్ టెస్ట్

**ఆదిలాబాద్ రీజియన్ లో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**బెల్లంపల్లి, విశాల భారతి :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ ఆదివారం బెల్లంపల్లిలో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1గంట వరకు నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు గంటముందే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు సంక్షేమ గురుకులాల వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హల్ టికెట్,ప్యాడు,బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింత్ పెన్ వెంట తీసుకొని రావాలన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆద్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రుక్మాపూర్ లో నడుస్తున్న సైనిక్ స్కూల్, కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైనిక్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఆదిలాబాద్ రీజియన్ లో మంచిర్యాల జిల్లాకు సంబంధించి బెల్లంపల్లి బాలుర సిఓఈ లోను ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ లోను, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించి ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేశారని తెలిపారు.
పరీక్షా కేంద్రాల వారీగా విద్యార్థుల వివరాలు.. ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ 6వ తరగతి 116 మంది,
ఇంటర్మీడియట్ 116 మంది,
ఆసిఫాబాద్ బాయ్స్
6వ తరగతి 96 మంది,
ఇంటర్మీడియట్ 62 మంది,
బెల్లంపల్లి సిఓఈ బాయ్స్
6వ తరగతి 229 మంది,
ఇంటర్మీడియట్ 233 మంది,
441మంది, 6వ తరగతికి 411 ఇంటర్మీడియట్ కు మొత్తం 852 మంది పరీక్షకు హాజరవుతున్నారు.



# వినయ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే

**గంగవ్వచిత్రపటానికి నివాళులు**

**అర్మూర్, విశాల భారతి:**అర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. వినయ్ కుమార్ రెడ్డి నానమ్మ గంగవ్వ ఇటీవల మరణించడంతో ఆర్మూర్ లోని ఆయన నివాసంలో పరామర్శించారు. అంతకు ముందు గంగవ్వ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్,నరాల రత్నాకర్ ,మాజి నిజం సాగర్ కెనాల్ ఛైర్మన్ మిర్ధపల్లి సాయి రెడ్డి , ఫతేపూర్ శ్రవణ్ రెడ్డి, ఎండి ప్రకాశ్ రెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను భాయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన రత్నం ప్రదీప్

**బెల్లంపల్లి విశాల భారతి:**కాసిపేట మండలం కొండాపూర్ యాపలో ఎంబడి కిషన్ వారి తల్లి తండ్రులు కీ.శే ఎంబడి మల్లయ్య, శంకరవ్వ జ్ఞాపకార్ధంగా రత్నం ప్రదీప్చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ఇలాంటి ప్రజా సేవ కార్యక్రమాలు ఈ వేసవి కాలంలో ప్రజల దహాన్ని తీరుస్తున్నందుకు ఎంబడి కిషన్ కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సత్తయ్య, అప్పని శ్రీనివాస్, అప్పల శేఖర్, మల్లేష్, ధర్మయ్య, రాజు, మహంకాళి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




## భీమా' మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు: హీరో గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. ఎ హర్ష దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటించారు. మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. ప్రెస్ మీట్ లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. భీమా చిత్రాన్ని గొప్పగా ఆదరించి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి కథని నా దగ్గరకి తీసుకొచ్చి, సినిమాని అద్భుతంగా తీసి, ప్రేక్షకుల చేత ప్రశంశలు అందుకునేలా చేసిన దర్శకుడు హర్షకి ధన్యవాదాలు. సినిమాకి కావాల్సినదంత సమకూర్చి ఎక్కడా రాజీపడకుండా సినిమా నిర్మించి ఇంత మంచి అవుట్ పుట్ తెచ్చిన నిర్మాతలు రాధమోహన్, శ్రీధర్ గారికి ధన్యవాదాలు. నరేష్ గారితో సినిమా చేసి చాలా కాలమైయింది. ఇందులో సెకండ్ హాఫ్ లో ఆయన పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. స్వామీ వండర్ ఫుల్ విజువల్స్ ఇచ్చారు. థియేటర్స్ లో అదిరిపోయాయి. అజ్జు చాలా మంచి డైలాగ్స్ రాశారు. డైలాగ్స్ కి థియేటర్స్ లో క్లాప్స్ పడుతున్నాయి. ఫైట్స్ ఎక్స్ ట్రార్డినరీగా వున్నాయి. ఇంటర్వెల్, ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ లో ఎమోషన్ ని అద్భుతంగా ఎలివేట్ చేస్తూ ఫైట్స్ డిజైన్ చేశారు రామ్ లక్ష్మణ్ మాస్టర్స్. చివరి అరగంట థియేటర్స్ లో క్లాప్స్, విజల్స్ పడుతూనే వున్నాయి. ఆర్ట్ డైరెక్టర్ అద్భుతంగా చేశారు. రవి బస్రూర్ ఎక్స్ ట్రార్డినరీగా మ్యూజిక్ చేశారు. తన మ్యూజిక్ ఈ సినిమాకి ఒక బ్యాక్ బోన్. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు తప్పకుండా థియేటర్ కి వెళ్లి సినిమా చూడండి. గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నిర్మాత కె కె రాధామోహన్ మాట్లాడుతూ..ఇంత మంచి ప్రాజెక్ట్ ని నా వద్దకు తీసుకొచ్చిన మా సహ నిర్మాత శ్రీధర్ గారికి ధన్యవాదాలు. ఇంతమంచి ప్రాజెక్ట్ ని చేసే అవకాశం ఇచ్చిన గోపీగారికి, హర్ష గారికి ధన్యవాదాలు. అజ్జు మంచి డైలాగ్స్ రాశాడు. ఆర్ట్ డైరెక్టర్ రమణ లంక సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. డీవోపీ స్వామీ అద్భతమైన విజువల్స్ ఇచ్చారు. ప్రేక్షకులు విజువల్స్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నరేష్ గారి పాత్ర అందరినీ అలరిస్తుంది. రవి బస్రూర్ మ్యూజిక్ ఈ సినిమాకి బ్యాక్ బోన్ గా నిలిచింది. గూస్ బంప్స్ మ్యూజిక్ ఇచ్చారు. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్, వెంకట్ అద్భుతంగా యాక్షన్ డిజైన్ చేశారు. ఎడిటర్ తమ్మిరాజు గారు చాలా అద్భుతంగా ఎడిట్ చేశారు. మా ప్రొడక్షన్ టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. గోపీచంద్ గారితో పంతం సినిమా తర్వాత మా అనుబంధం అలానే కొనసాగుతుంది. ఈ ప్రాజెక్ట్ చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించాం. సినిమా విజువల్స్ రిచ్ నెస్ తెరపై కనిపిస్తుంది. సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పంధన వస్తోంది'' అన్నారు.



## ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్లాతింగ్ బ్రాండ్ అంబాసిడర్ గా ఆకాష్ పూరి

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడిగా పలు సూపర్ హిట్ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు ఆకాష్ పూరి. హీరోగా మారి ఆంధ్రా పోరి, మెహబూబా, రొమాంటిక్, చోర్ బజార్ వంటి విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ యంగ్ హీరో ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్లాత్ బ్రాండింగ్ కు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ బ్రాండింగ్ కోసం స్టైలిష్ ఫొటో షూట్ చేశాడు ఆకాష్ పూరి. ఈ కొత్త లుక్ లో ఆకాష్ పూరి ఆకట్టుకుంటున్నాడు. సోషల్ మీడియాలోనూ ఆకాష్ పూరి న్యూ లుక్ ఫొటో షూట్ స్టిల్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్రేజీ మెన్స్ క్లాత్ బ్రాండింగ్ గా పేరు తెచ్చుకుంటోంది. త్వరలోనే ఆకాష్ పూరి కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ను అనౌన్స్ చేయబోతున్నాడు.



## కఠినమైన నిర్ణయం.. తప్పలేదన్న సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఒప్పకోవాలే కానీ ఏడాదికి అయిదు ఆరు సినిమాలు చేయగల సత్తా మరియు స్టార్ డమ్ ఆమెకు ఉంది. అలాంటి సమయంలో సమంత ఏడాది పాటు బ్రేక్ తీసుకోవడం ఆమె కెరీర్ లో అత్యంత కీలక నిర్ణయంగా సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో బ్రేక్ తీసుకోవడం, ఏడాది పాటు సమయం వృధా చేయడం పై సమంత తాజాగా ఒక జాతీయ స్థాయి మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించింది. తనకు ఏడాది బ్రేక్ తీసుకోవడం అనేది అత్యంత కఠినమైన నిర్ణయమే అంటూ సమంత చెప్పకొచ్చింది. కెరీర్ తో పోల్చితే ఆరోగ్యం కు ప్రాముఖ్యత ఇచ్చాను. అందుకే బ్రేక్ అనేది కఠినమైన నిర్ణయం అయినా కూడా తప్పని పరిస్థితుల్లో ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సమంత చెప్పకొచ్చింది. ముందు ముందు ఎలాంటి ఇబ్బంది ఉండవని భావిస్తున్నట్లుగా సమంత పేర్కొంది. ఏడాది బ్రేక్ పూర్తి చేసుకున్న సమంత కొత్త సినిమాలకు ఇంకా అధికారికంగా కమిట్ అవ్వలేదు. ఇప్పటి వరకు పలు కథలు విన్నట్లుగా తెలుస్తోంది. రీ ఎంట్రీ లో సమంత మొదటి సినిమా ఏ భాషలో ఉంటుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది ఖుషి సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సమంత త్వరలో వరుణ్ దావన్ తో కలిసి నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సమంత మరోసారి వెబ్ సిరీస్ తో ఓటీటీ ప్రేక్షకులను షేక్ చేయడం ఖాయంగా మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు.

## మా అమ్మ ఎప్పటికీ నాతోనే వుండాలి.. అందుకే నా పేరు సాయి ``దుర్గ తేజ్ గా మార్చుకున్నాను



సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, మహిళల పట్ల గౌరవం వున్న కథానాయకుల్లో జాబితాలో ముందు వరుసలో వుంటారు హీరో సాయి దుర్గ తేజ్. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తన సంపాదనలో కొంత ఛారిటీ కూడా చేస్తుంటారు. విజయవాడలోని వృద్ధాశ్రమం తో పాటు తెలంగాణలోని ఓ ఊళ్లో 100 మందికి పైగా ఉన్న స్కూల్ లోని పిల్లల బాధ్యత కూడా తీసుకున్నారు. ఈ సామాజిక కోణంలోనే ఆలోచించి మహిళల పట్ల తనకున్న అమితమైన గౌరవం, సైనికుల పట్ల వున్న ప్రేమతో ఆయన ప్రధాన పాత్రలో నటించిన మ్యూజికల్ షాట్ ఫీచర్ సత్య. కలర్స్ స్వాతి ఆయనకు భార్యగా నటించిన ఈ మ్యూజికల్ షాట్ ఫీచర్‌ను దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంతో కలిసి సాయి దుర్గతేజ్ సొంత సంస్థ విజయ దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ ఈ షాట్ ఫీచర్‌ను నిర్మించింది. హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మాతలు. కాగా శుక్రవారం మహిళా దినోత్సం సందర్భంగా ఈ చిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్రం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా హీరో సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ నా జీవితంలో ముగ్గురు గొప్ప మహిళలు వున్నారు. మా అమ్మమ్మ అంజనా దేవి గారు, మా అమ్మ విజయ దుర్గ , మా పిన్ని మాధవి. వీరే నా బిగ్గెస్ట్ హ్యాపీనెస్. ఇక ఈ సినిమా నా స్నేహితులు నవీన్, హర్షిత్ చేస్తున్నారని తెలియగానే, ఇంత గొప్ప సినిమాలో నేను భాగమవుతానని అడిగి జాయిన్ అయ్యాను. ఈ సినిమా ద్వారా నవీన్ నాలో కొత్త యాంగిల్‌ను తీసుకొచ్చాడు. ఇప్పటి వరకు దాదాపు 25 ఫిలిం ఫెస్టివల్స్‌లో ఈ చిత్రం ప్రదర్శింపబడింది. చాలా అవార్డులు కూడా వచ్చాయి అన్నారు.

**మా అమ్మ ఎప్పటికీ నాతోనే వుండాలి: సాయి దుర్గతేజ్**

సినిమా కెరీర్ ప్రారంభించినప్పటి నుండి నాకు మా అమ్మపేరు మీద ఓ నిర్మాణ సంస్థన ప్రారంభించాలని వుండేది. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్ ను ప్రారంభించి, దిల్ రాజు ప్రొడక్షన్స్‌తో కలిసి ఈ సినిమా నిర్మించాను. అమా అమ్మ ఎప్పడూ నాతోనే వుండాలి. అందుకే ఇక నుంచి నా పేరును సాయి దుర్గతేజ్‌గా మార్చుకుంటున్నాను అని తెలిపారు. దేశం కోసం దేశ సరిహద్దుల్లో ప్రాణాలను అర్పిస్తున్న సైనికులకు, వారి వెనుకున్న ఎందరో తల్లులు, భార్యలు, అక్కలు, చెల్లెళ్లకు నివాళి గా.. మంచి కాన్సెప్ట్ తో ఈ షార్ట్ ఫిల్మ్ ను రూపొందించారు. ఇందులో సోల్జర్ గా సాయిధరమ్ తేజ్ కనిపిస్తారు.




## 'చౌర్య పాఠం' నుంచి తెలిసి తెలిసి పాట విడుదల

ధమాకాతో మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన దర్శకుడు త్రినాధరావు నక్కిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా 'చౌర్య పాఠం' తో నిర్మాతగా మారారు. నక్కిన నెరేటివ్స్ బ్యానర్‌పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్ర రామ్ హీరోగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా 'చౌర్య పాఠం' ఫస్ట్ సింగిల్ తెలిసి తెలిసి పాటని విడుదల చేసి మ్యూజికల్ జర్నీని ప్రారభించారు మేకర్స్. డేవ్ జాంద్ ఈ పాటని సోల్ ఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. కళ్యాణచక్రవర్తి త్రిపురనేని మనసుని హత్తుకునే లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, హరిచరణ్ తమ అద్భుతమైన వోకల్స్ తో ఆకట్టుకున్నారు. ఈ పాటలో ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ కెమిస్ట్రీ మెస్మరైజింగ్ గా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. మళ్ళీ మళ్ళీ వినాలించేలా వున్న ఈ పాట ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.